
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 09 అక్టోబర్ 2022 ఆదివారం – అమరావతి | సంపుటి : 1 | సంచిక : 234


## ఉత్తరాంధ్రకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి

కిమిడి కళా వెంకట్రావు డిమాండ్




5

## సమీక్షలకే పరిమితమైన జగన్‌రెడ్డి పాలన

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



7

## ధర్మాన, బొత్స నాలుక మడతేసే రాజకీయ వ్యభిచారులు

టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు నక్కా ఆనంద్‌బాబు



8

# అప్పలరాజు... ఏమిరా నీవల్ల ఉత్తరాంధ్రకు ఉపయోగం?



4

- మూడున్నరేళ్లలో సీదిరి వసూళ్లు రూ.600 కోట్లు
- హెర్గ్ ఫార్మా పేరుతో ఉత్తరాంధ్ర ప్రజల నిలువుదోపిడీ
- రేయింబవళ్లు అక్రమతవ్వకాలు... కొండలు, గుట్టలు మాయం
- అప్పలరాజు అడ్డగోలు దోపిడీపర్వం వెనుక ఆ నలుగురు?
- గ్రానైట్ వసూళ్ల పంపకాల్లో ఎమ్మెల్సీ దువ్వాడతో విభేదాలు
- 40నెలల్లో అరక్షణమైనా అభివృద్ధిపై ఆలోచించావా అప్పలరాజు?


# సర్పంచ్‌లు బిచ్చగాళ్లా జగన్‌రెడ్డీ?



6

- నిర్బంధాలు కాదు... నిధులివ్వండి
- పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం
- నిధుల మళ్లింపుతో మనుగడే ప్రశ్నార్థకం
- దారిమళ్లించిన 8,700 కోట్లు జమచేయండి
- అక్రమ కేసులు వెనక్కితీసుకోండి
- టిడిపి అధినేత చంద్రబాబునాయుడు డిమాండ్

# మహాపురుషుడి మైలురాళ్లు



## సంచార న్యాయస్థానం

పేద ప్రజల సౌకర్యం కోసం

సంచార నాయస్థానాలని

ప్రవేశపెట్టిన

అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## అక్షరాస్యత పెంపు

అక్షర సంక్రాంతి కార్యక్రమం

ద్వారా 1991లో

44.09% ఉన్న


అక్షరాస్యతను 2003

నాటికి 72.86%నికి

పెంచారు

మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


అధికారానికి సరైన
నిర్వచనం మానవసేవ.
ఆ సేవను ప్రతి వ్యక్తికి
అందించటమే
అధికారం పరమార్థం
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : నాయీ బ్రాహ్మణుల దుకాణాలకు ఏటా రూ.10 వేలు
110
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
నాయీ బ్రాహ్మణుల్లో
10% మందికి కూడా
ఇవ్వడం లేదు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# అప్పలరాజు... ఏమిరా నీవల్ల ఉత్తరాంధ్రకు ఉపయోగం?

- మూడున్నరేళ్లలో సీదిరి వసూళ్లు రూ.600 కోట్లు
- హెర్గ్ ఫార్మా పేరుతో ఉత్తరాంధ్ర ప్రజల నిలువుదోపిడీ
- రేయింబవళ్లు అక్రమతవ్వకాలు... కొండలు, గుట్టలు మాయం
- అప్పలరాజు అడ్డగోలు దోపిడీపర్వం వెనుక ఆ నలుగురు?
- గ్రానైట్ వసూళ్ల పంపకాల్లో ఎమ్మెల్సీ దువ్వాడతో విభేదాలు
- 40నెలల్లో అరక్షణమైనా అభివృద్ధిపై ఆలోచించావా అప్పలరాజు?


హద్దుల్లేని అక్రమాలు.. పట్టపగలే తవ్వకాలు..!
- డీపట్టా భూములపై మట్టి మాఫియా కన్ను

న్యూస్‌టుడే, మందస

ప్రభుత్వ ఆదాయానికి గండి...

మళ్లీ మొదలు...

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..

అలా చేయడం నేరం...

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - శ్రీకాకుళం)

అమరావతి రైతుల మహాపాదయాత్రపై విషం చిమ్ముతూ ఉత్తరాంధ్రపై అవ్యాజ్యమైన ప్రేమ ఒలకబోస్తూ మొసలికన్నీరు కారుస్తున్న రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు నిజంగా ఉత్తరాంధ్రపై ప్రేమ ఉందా? లేక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆదేశాలకు లోబడి తాడేపల్లి ప్యాలెస్ పాలేరు సజ్జల డైరక్షన్‌లో సరికొత్త జగన్నాటకానికి తెరలేపారా? అన్నది ఇప్పుడు ఉత్తరాంధ్ర వాసుల మెదళ్లను తొలుస్తున్న మిలియన్ డాలర్ల ప్రశ్న. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేన్నరేళ్లలో తన సొంత నియోజకవర్గం పలాసకు గానీ, ఉత్తరాంధ్ర అభివృద్ధి పై అరక్షణం కూడా ఆలోచించకుండా... అడ్డగోలుగా దోచుకోవడమే పనిగా పెట్టుకున్న మంత్రి అప్పలరాజు దోపిడీ పర్వాన్ని విజ్ఞులైన ప్రజల ముందుంచాలన్నదే మా అభిమతం. అధికారంలోకి వచ్చిన 40నెలల్లో అక్షరాలా 600కోట్లు దోచుకున్న సీదిరి బాగోతాన్ని మీ ముందుకు తెస్తున్నాం. కపట పాలకుల మూడుముక్క లాట వెనుక దాగిన దోపిడీ ఎజెండాను ప్రజల ముందుకు తేవడమే మా లక్ష్యం. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అని నమ్మి అట్టడుగువర్గాల అభివృద్ధి, సంక్షేమమే ఏకైక ఎజెండాగా 40 సంవత్సరాలుగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోంది తెలుగుదేశం పార్టీ. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఎవరు తమవద్దకు వచ్చినా అక్కున చేర్చుకొని ప్రేమాభిమానాలు కురిపించే కల్లాకపటమెరుగని ఉత్తరాంధ్ర ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న రాబందుల నిజ స్వరూపాన్ని మీ ముందుకు తెస్తోంది చైతన్య రథం.

## హెర్గ్ ఫార్మా పేరుతో అడ్డగోలు దోపిడీ!

మంత్రి అప్పలరాజు హెర్గ్ ఫార్మాస్యూటికల్స్ పేరుతో ఒక మందుల కంపెనీని విశాఖలో ఏర్పాటుచేసి... ఈకంపెనీ ద్వారా యావత్ ఉత్తరాంధ్రలోని ఆసుపత్రులకు నాసిరకం మందులను అంటగడుతూ కోట్లు గడిస్తున్నారు. తమ కంపెనీలో తయారుచేసిన మందులే రాయాలంటూ ఆసుపత్రులపై పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చి నాసిరకం మందులతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ నెలకు రూ.25 కోట్ల రూపాయల టర్నోవర్‌తో నడుస్తోంది. అక్రమ వసూళ్లలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకున్న అప్పలరాజు తన బాస్‌నే అనుకరిస్తూ నియోజకవర్గంలో నలుగురు ఏజంట్లను పెట్టుకొని పెద్దఎత్తున దందాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అల్లు వెంకటరమణ, పొదవలస మన్మధరావు, పుట్నాల వెంకటరమణ, హన్మంతు బుజ్జి అనే నలుగురు అప్పలరాజు ఏజంట్లు. పలాసలో జరిగే ప్రతి దందాలోనూ ఈ నలుగురే సూత్రధారులు, పాత్రదారులుగా కన్పిస్తారు. ఇది కేవలం పలాసలోనేగాక యావత్ శ్రీకాకుళం జిల్లాలో జగమెరిగిన సత్యం.

## గ్రానైట్ వసూళ్లలో దువ్వాడతో విభేదాలు!

గ్రానైట్ వ్యాపారస్తుల నుంచి వసూళ్లలో వాటాల విషయంలో మంత్రి అప్పలరాజు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయి. పలాసలో నీకేం పని, నువ్వెందుకు వసూళ్లు చేస్తున్నావంటూ అప్పలరాజు కొద్దిరోజుల క్రితం దువ్వాడ గొడవకు దిగే వరకు పరిస్థితి వెళ్లింది. పలాస నియోజకవర్గం ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కొండలు, టూరిజానికి ప్రసిద్ధి. మందస మండలంలో అత్యంత ఎత్తైన



మహేంద్రగిరి పర్వతాలు నియోజకవర్గానికి ప్రకృతి ఇచ్చిన వరం. మంత్రి అప్పలరాజు ఎమ్మెల్యే అయిన నాటి నుంచి నియోజకవర్గంలో ఉన్న కొండలు, గుట్టలు మాయమైపోయి స్వరూపమే మారిపోయింది. మందస మండలం నల్లబొడ్డూరు కొండ సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. అక్రమ మైనింగ్‌కు తెరలేపి 6 నెలల్లో కొండ మొత్తాన్ని కరిగించేసి ఆ భూమిలోనే ఇళ్లపట్టాలు వేసి రూ.50 కోట్ల మేర వెనకేసుకున్న ఘనిమంతుడు అప్పలరాజు. ఈ బాగోతంపై ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

## అడవులు, కొండలు, గుట్టలన్నీ మాయం!

అడవులు, కొండ ప్రాంతాల్లో ఉన్న భారీ వృక్షాలను అక్రమంగా నరికివేసి కోట్లు పోగేసుకున్నారు. ఒక్క పలాసలోనే గాక జిల్లాలో అడవులు, కొండల సమీపంలో భారీఎత్తున చెట్లను నరికేస్తూ కలపను తరలిస్తున్నారు. అటవీ అధికారులను లోబర్చుకొని జులుమూరు, మందస, పలాసలో తమ బినామీలతో ప్రత్యేకంగా టింబర్ డిపోలు ఏర్పాటుచేసి రేయింబవళ్లు పెద్ద ఎత్తున అటవీ సంపదను కొల్లగొడుతున్నారు. 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సూదికొండను దొంగ పత్రాలు సృష్టించి అక్రమంగా తవ్వేసి రూ.10 కోట్ల మేర వెనకేసుకున్నారు. టీడీపీ హయాంలో పర్యాటక కేంద్రంగా వెలుగొందిన నెమలికొండను అక్రమ తవ్వకాలకు అడ్డాగా మార్చారు. వజ్రపుకొత్తూరు మండలంలోని తాడివాడకొండలో 25శాతం మేర అప్పలరాజు మింగేశాడు. రాత్రికి రాత్రే అక్రమ మైనింగ్ చేస్తూ వందల లారీల గ్రావెల్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

## ఇళ్లపట్టాల్లో భారీగా అవినీతి!

జగనన్న కాలనీలపేరుతో ముఖ్యమంత్రి ఓ వైపు అట్టహాసంగా ప్రచారం చేసుకుంటుంటే మంత్రి అప్పలరాజు మాత్రం ఇళ్లపట్టాలను కూడా ఆదాయ వనరుగా మార్చుకున్నారు. మందస మండలంలో పట్టాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు లబ్దిదారుల నుంచి దండేశారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# అప్పలరాజు... ఏమిరా నీవల్ల ఉత్తరాంధ్రకు ఉపయోగం?

వజ్రపుకొత్తూరు, పలాస, కాశీబుగ్గ మునిసిపాల్టీ లోనూ అక్రమాలు బయటపడ్డాయి. మంత్రి అప్పల రాజు అండతో అధికార పార్టీకి చెందిన చోటా,మోటా నేతలు లబ్ధిదారుల నుంచి ముక్కుపిండి మరీ వసూలు చేశారు. పలాస - కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఏ పని జరగాలన్నా మంత్రి అప్పలరాజుకు కప్పం చెల్లించాల్సిందే. శానిటైజేషన్ కాంట్రాక్టర్ల నుంచి వాటర్ ట్యాంక్‌ల కాంట్రాక్టర్ల వరకు అందరి దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఆ డబ్బుతో విశాఖలో భారీ వెంచర్ వేశారు. రోడ్డు విస్తరణ పేరుతో షాపుల దగ్గర నుంచి ఒకసారి, కూల్చేసే కాంట్రాక్టర్ దగ్గర నుంచి ఒకసారి, రోడ్లేసే కాంట్రాక్టర్ దగ్గర నుంచి... ఇలా ప్రతి అడుగులోనూ అప్పలరాజు మార్కు అవినీతి పలాసలో విలయతాండవం చేస్తోంది.


ప్రభుత్వ భూమి కబ్జా
- మొగిలిపాడులో చెరువు స్థలాన్ని రూ.కోటికి అమ్మేసిన ఘనుడు
- దానిని మళ్లీ రూ.1.50 కోట్లకు విక్రయించేందుకు బ్రోకర్ల యత్నం
- ఆక్రమణలు తొలగించిన రెవెన్యూ అధికారులు

మొగిలిపాడు వద్ద ప్రభుత్వ స్థలంలో కంచెను తొలగిస్తున్న దృశ్యం

పలాస, జూన్ 10:

## వసూళ్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు!

బాధిత ప్రజల పక్షాన నిలబడి న్యాయంచేయాల్సిన పోలీసులు పలాసలో ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని అమలుచేస్తూ న్యాయం కోసం పోలీసుస్టేషన్ మెట్లెక్కే వారితో బేరసారాలకు దిగుతున్నారు. పలాసలో కేసుకో రేటు నిర్ణయించి పోలీసు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. భూ వివాదాలు, కుటుంబ తగాదాల సెటిల్‌మెంట్ల నుంచి ఇసుక అక్రమ రవాణా వరకూ అన్ని అక్రమ వసూళ్లకు పోలీస్ స్టేషన్లు కేంద్రంగా మారాయి. కాశీబుగ్గ సీఐ శంకర్‌రావు మంత్రి అప్పలరాజు ఇంట్లో పాలేరు మాదిరిగా వ్యవహరిస్తూ అక్రమాలకు కేంద్రబిందువుగా మారారు. మంత్రి అండదండలతో మూడున్నరేళ్లుగా కాశీబుగ్గలోనే కొనసాగుతున్నారు. ఈ సిఐ మంత్రి అప్పలరాజుకు ప్రతినెలా రూ.10 లక్షలు కప్పం కడుతూ తమ పోస్టు కాపాడుకుంటున్నారన్న డిపార్ట్ మెంట్ లో అంతర్గతంగా నడుస్తున్న టాక్. ల్యాండ్ సెటిల్‌మెంట్లు, కాంట్రాక్టర్ల గొడవలు వంటివి ఏమొచ్చినా మంత్రికి ముందుగా తెలియపర్చి సెటిల్మెంట్ చేస్తూ నీకిది నాకది అనే పాలసీని అమలుచేస్తున్నారు. శంకర్‌రావు పనిచేసేది కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో అయినా పలాస నియోజకవర్గంలో ఎవరైనా సోషల్ మీడియాలో అక్రమంగా పోస్టులు పెడితే చాలు అక్కడకు వెళ్లి అక్రమ కేసులు పెట్టి కాశీబుగ్గ తీసుకువచ్చి వేధింపులకు గురిచేస్తున్నారు. మంత్రి అప్పలరాజుకు మరో నమ్మినబంటు డిఎస్పీ శివరాం రెడ్డి. ఈయన నెలకు రూ.25 లక్షలు చెల్లిస్తుంటారని సమాచారం. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి కేసుకు ఒక రేటు నిర్ణయించి ప్రజల రక్తాన్ని జలగల్లా పీక్కుతింటున్నారు.

## అంగన్ వాడీ పోస్టులు కూడా అమ్మకానికి?

అంతంతమాత్రపు జీతాలతో గ్రామాల్లో సేవలం దించే అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పోస్టులను కూడా మంత్రి అప్పలరాజు ఇటీవల అమ్మకానికి పెట్టారు. ఆముదాలవలస ఎమ్మెల్యేతో రహస్య భేటీలు నిర్వహిం చి ఒక్కో పోస్టు రూ.10 లక్షల చొప్పున బేరం కుదు ర్చుకున్నారు. అయితే ఈ పోస్టుల రిక్రూట్ మెంట్ పై ఇటీవల కోర్టు స్టే విధించడంతో కథ అడ్డం తిరిగింది. కోవిడ్ విపత్తును సాయం అవకాశంగా మల్చుకొని దాదాపు రూ.40 కోట్లరూపాయల మేర అక్రమార్జనకు పాల్పడ్డారు.

తమ హెర్గ్ ఫార్మాకి చెందిన నాసిరకం మందు లను ఆసుపత్రులకు అంటగట్టి పెద్దఎత్తున అవకతవక లకు పాల్పడ్డారు. వైట్ గోల్డ్ సిటీగా ప్రపంచ ప్రసిద్ధి గాంచి ఉత్తరాంధ్రకే తలమానికంగా నిలచిన పలాస నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై జగన్‌రెడ్డి మంత్రివర్గంలో పశుసంవర్ధకశాఖ మంత్రిగా పని చేస్తున్న సీదిరి అప్పలరాజు మూడున్నరేళ్లుగా ఏనాడు నియోజకవర్గం పైన గానీ, ఉత్తరాంధ్ర ప్రజల కోసం గానీ ఆలో చించింది లేదు.

అడ్డగోలుగా దోచుకోవడమే పనిగా పెట్టుకొని గత 40 నెలలుగా భారీఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని మత్స్య కారుల నుంచి జీడి పరిశ్రమ కార్మికుల వరకు ఏ ఒక్కరినీ వదలకుండా అక్రమ వసూళ్లకు పాల్పడు తూ... ఆ పాపపు సొమ్మును విశాఖ నగరంలో పెట్టుబడులుగా పెడుతున్నారు. తమ దోపిడీని ప్రజలు గమనించకుండా చూసుకునేందుకు ప్రాంతీయ విద్వే షాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న అప్పలరాజు లాంటి నేతల అసలు స్వరూపాన్ని చైతన్యవంతులైన ఉత్తరాంధ్ర ప్రజలు గమనించాల్సిం దిగా కోరుతున్నాం.

# ఉత్తరాంధ్రకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి

## కిమిడి కళా వెంకట్రావు డిమాండ్




ఎచ్చెర్ల (చైతన్యరథం) అక్టోబర్ 8: అమరావతి రైతుల పాదయాత్రపై మంత్రుల మాటలు ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టు అని మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎచ్చెర్లలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ... రాజధాని అమరావతి కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని, రాష్ట్రాభివృద్ధి కోసం వారి భూముల్ని ప్రభుత్వానికి ఉచితంగా అందిస్తే అటువంటి త్యాగమూర్తులను మంత్రులు చంపేస్తాం, నరికేస్తామంటూ మాట్లాడటం బాధాకరమన్నారు. మనుషుల్ని నరకడానికేనా? మీకు పదవులిచ్చింది? అని ప్రశ్నించారు. మంత్రి పదవుల కోసం ఏది పడితే అది మాట్లాడుతున్న మంత్రులు... రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. రైతుల పాదయాత్రకు స్వయంగా హైకోర్ట్ అనుమతిచ్చిందని, రైతులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే విద్వేషాలు రెచ్చగొడుతూ మంత్రులు నరికేస్తామని మాట్లాడటం భావ్యం కాదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా పనిచేయడం లేదని, ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకుని రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్నారు. వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు ఏం చేసిందో చెప్పాలన్నారు. అభివృద్ధి చేయడం చేతగాక ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని, మంత్రులు సైతం తమ పదవులు కాపాడుకోవడం కోసం ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతి రైతులకు తమ మద్దతు ఉంటుందని కళా వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు బిచ్చగాళ్లా జగన్‌రెడ్డీ?

- నిర్బంధాలు కాదు... నిధులివ్వండి
- పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం
- నిధుల మళ్లింపుతో మనుగడే ప్రశ్నార్థకం
- దారిమళ్లించిన 8,700 కోట్లు జమచేయండి
- అక్రమ కేసులు వెనక్కి తీసుకోండి
- టిడిపి అధినేత చంద్రబాబునాయుడు డిమాండ్



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 8: రాష్ట్రంలో పంచాయతీలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. ఆర్థికసంఘం నిధుల మళ్లింపుతో పంచాయతీలు తమ ఉనికి కోల్పోతున్నాయని చంద్రబాబు అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజ్యాంగబద్ధంగా తమకు లభించిన హక్కుల కోసం పార్టీలకు అతీతంగా సర్పంచ్ లు నిన్న చేపట్టిన నిరసనలను ప్రభుత్వం అణిచివెయ్యడం దారుణమని అన్నారు. తమ సమస్యపై గళమెత్తిన సర్పంచ్‌లపై కేసులు, నిర్బంధాలు వైసిపి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. సర్పంచ్‌ల సంఘం డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని... అవి వారి హక్కులని గుర్తించాలన్నారు.వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వ్యవస్థలతోపాటు...గ్రామీణ వ్యవస్థలో కీలకమైన పంచాయతీలు నాశనం అవుతున్నాయి. ప్రభుత్వం దారి మళ్లించిన 14,15 ఆర్థిక సంఘం నిధులు రూ.8700 కోట్లు తిరిగి గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చెయ్యాలి. 2014 తరువాత టిడిపి హయంలో దాదాపు 36వేల కోట్ల 14వ ఆర్థిక సంఘం నిధులు, నరేగా నిధులు పంచాయతీలకే ఇచ్చాం. వీటి ద్వారానే సర్పంచ్‌లు గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. తద్వారా గ్రామాలలో సర్పంచ్‌ల గౌరవాన్ని పెంచాం. అలాంటిది ఇప్పుడు వైసిపి ప్రభుత్వం సర్పంచ్‌లను బిక్షగాళ్లలా చూస్తున్న వైఖరిదారుణమని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం తన తప్పుదిద్దుకుని ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ ఖాతాల్లో జమ చేయ్యాలి. హక్కుల కోసం పోరాడుతున్న సర్పంచ్‌లపై నిర్బంధాలు, కేసులు వెనక్కి తీసుకోవాలని టిడిపి అధినేత డిమాండ్ చేశారు.

# ప్రేమించలేదని యువతి గొంతకోసి చంపిన ఉన్మాది!

## కాకినాడ రూరల్‌లో దారుణం

కాకినాడ (చైతన్య రథం), అక్టోబర్ 8: కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ కరప మండలం కూరాడ గ్రామానికి చెందిన కాదా దేవికను ప్రేమపేరుతో వేధిస్తూ వచ్చిన ఓ ఉన్మాది శనివారం పట్టపగలు నడి రోడ్డుపై గొంతుకోసి చంపారు.

కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన గుబ్బల వెంకట సూర్యనారాయణ ప్రేమించాలంటూ వెంటపడుతున్నాడు. దేవిక అంగీక రించకపోవటంతో సూర్యనారాయణ ఆమెపై కోపం పెంచుకున్నాడు. ఈ విషయమై పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టటం కూడా జరిగింది. పెద్దలు మంద లించి గుబ్బల వెంకట సూర్యనారాయణను దూరంగా ఉండాలని చెప్పటంతో కుటుంబ సభ్యులు ఇతనిని హైదరాబాద్‌కు పంపించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం దేవిక షాపింగ్ కోసం కరపకు వెళ్లి తిరిగి స్కూటీపై కోరాడ వస్తుండగా మార్గమధ్యలో పెదపూడి మండలం కాండ్రేగుల గ్రామం దగ్గర వెంకట సూర్యనారాయణ కాపుకాసి వెంబడించి కత్తితో నరికాడు. అంబులెన్స్ వచ్చేసరికి ఆమె తీవ్రంగా రక్తస్రావమై చనిపోయింది. స్థానికులు అతన్ని చెట్టుకి కట్టేసి చితకబాదారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెదపూడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితున్ని అదుపులో తీసుకున్నారు.



## టీడీపీ బీసీ సాధికార సమితి కన్వీనర్లు, లీగల్ సెల్ కార్యదర్శుల నియామకం

అమరావతి, అక్టోబరు 8(చైతన్యరథం): తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం బీసీ సాధికార సమితి నియోజకవర్గ కన్వీనర్లను, సభ్యులను, పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీలో అదనంగా కార్యదర్శులను, ఉపాధ్యక్షులను నియమించారు.

బీసీ సాధికార సమితి శాసనసభ నియోజకవర్గ కన్వీనర్లను 90 మందిని, సభ్యులను 126 మందిని నియమించారు. లీగల్ సెల్ రాష్ట్ర కమిటీలో అదనంగా ఉపాధ్యక్షులుగా నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన పంగులూరి అంజనేయ చౌదరిని, కార్యదర్శులుగా నందిగామ నియోజకవర్గానికి చెందిన బొందలపాటి రామకృష్ణ, తాడికొండ నియోజక వర్గానికి చెందిన పొన్నం రవీంద్రబాబులను నియమించారు.

## మహిళలకు రక్షణ కల్పించలేని సీఎం, డీజీపీ ఎందుకు?

### తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాఖపట్నం, అక్టోబరు 8(చైతన్యరథం): వైసీపీ పాలనలో మహిళల ప్రాణ, మానాలకు రక్షణ లేకుండా పోయిందని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపడ్డారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అనంతపురం జిల్లాలో జరిగిన బాలిక ఆత్మహత్యను టీడీపీకి ఆపాదించి రాజకీయాలు మాట్లాడిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో వివాహితపై ఆరుగురు గ్యాంగ్ రేప్ చేశారని, స్థానిక సీఐ బాధిత మహిళ ఫిర్యాదు తీసుకోకపోగా ఆ మహిళను బూతులు తిట్టి మానసిక క్షోభకు గురి చేయటంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి నిందితుల్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఆత్మహత్యకు పాల్పడిన మహిళ మృత దేహానికి పోస్టుమార్టం జరుగుతుండగానే కాకినాడలో ప్రేమోన్మాది మరో యువతి గొంతు కోసి చంపినట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఎక్కడుందని అడిగారు. మహిళలకు రక్షణ కల్పించలేని ముఖ్యమంత్రి, డీజీపీ, హోంమంత్రి, మహిళా కమిషన్ ఎందుకు అని అనిత ప్రశ్నించారు.



# సమీక్షలకే పరిమితమైన జగన్‌రెడ్డి పాలన

## మూడున్నరేళ్లలో 3 కిలో మీటర్ల రోడ్డు కూడా వేయలేదు

### రోడ్ల నిర్మాణానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేక చేతులెత్తేసిన జగన్ ● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

అమరావతి, అక్టోబరు 8 (చైతన్యరథం): మూడున్నరేళ్ల పాలనలో 3 కిలో మీటర్ల కొత్తరోడ్లు కూడా వేయించలేని జగన్‌రెడ్డి రోడ్ల నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై ఉత్తుత్తి సమీక్షలు చేస్తూ, ప్రజల్నిఇంకా మోసగించాలని చూస్తున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి మాటలు,సమీక్షల ముఖ్యమంత్రిగా మిగిలిపోయాడు. మే 10న, జూన్ 21న, అక్టోబరు 7న జరిగిన సమీక్షల్లో పట్టణాభివృద్ధి, పురపాలక, రోడ్లు భవనాల శాఖలపై జగన్‌రెడ్డి అధికారులతో చర్చించారు. మే నుంచి అక్టోబరు వరకు 3 సమీక్షలు చేసిన 3కిలోమీటర్ల రోడ్డైనావేశాడా?. జగన్‌రెడ్డి మాటల పాలనలో చేతలు శూన్యం. మూడున్నరేళ్లలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేయని ఏకైక ప్రభుత్వం దేశంలో వైసీపీ ప్రభుత్వం ఒక్కటే. రోడ్ల నిర్మాణంపై ఏంచేశాడో వివరిస్తూ జగన్‌రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలి. ప్రతి లీటర్ ఇంధనంపై రూపాయి సెస్ వసూలు చేస్తూ జగన్‌రెడ్డి రూ.2,500 కోట్లు రాబట్టాడు. ఆ సొమ్ముతో రాష్ట్రంలో ఎక్కడైనా ఒక చిన్నరోడ్డు వేశాడా? రూ.11,193 కోట్ల వ్యయంతో రోడ్లు వేస్తున్నట్లు, రూ.10,368 కోట్ల విలువైన పనులకు శంఖుస్థాపన చేస్తున్నట్లు గతంలో జగన్‌రెడ్డి బ్లూ మీడియాలో ఆర్భాటంగా ప్రకటనలిచ్చారు. అంతిమంగా రోడ్ల నిర్మాణాన్ని ప్రకటనలకే పరిమితం చేశాడు. రోడ్ల మరమ్మతులకు, కొత్తవి వేయడానికి కాంట్రాక్టర్లు ఎందుకు ముందుకు రావడంలేదో జగన్‌రెడ్డి చెప్పాలి.



గత ప్రభుత్వంలో పనులు చేసిన కాంట్రాక్టర్లపై కక్ష సాధింపులకు పాల్పడిన జగన్‌రెడ్డిని, ఆయన ప్రభుత్వాన్ని వారు నమ్మేపరిస్థితి లేకుండా పోయింది.

#### మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేక చేతులెత్తేసిన జగన్‌రెడ్డి

నాబార్డ్ కింద వచ్చిన రూ.1100 కోట్ల గ్రాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వ ఇవ్వాల్సిన వాటా(మ్యాచింగ్ గ్రాంట్) ఇవ్వలేక జగన్‌రెడ్డి చేతులెత్తేశాడు. దాంతో ఆసొమ్ము కూడా వెనక్కు వెళ్లిపోయింది. రోడ్లు వేయలేని ముఖ్యమంత్రి టీడీపీ హాయాంలో జరిగిన అభివృద్ధిని తాను చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. రోడ్ల మరమ్మతులు చేయలేని జగన్‌రెడ్డి, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తనదిగా చెప్పుకుంటున్నాడు.విజయవాడలో కనకదుర్గ వారధి టీడీపీ హాయాంలో పూర్తైతే దాన్ని తాను పూర్తి చేసినట్లు డబ్బాలు కొట్టుకున్నాడు. చంద్రబాబు హాయాంలో 2,694 కిలో మీటర్ల వరకు రోడ్లు వేశారు. జగన్‌రెడ్డి తన మూడున్నరేళ్లపాలనలో 2 కిలో మీటర్ల రోడ్డు కూడావేయలేదు. ఈమూడు సమీక్షల మధ్య కాలంలో రాష్ట్రంలో ఏరోడ్డైనా బాగుచేశారా? అక్టోబరు 7న జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ డిసెంబరు ఆఖరికి రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం పూర్తికావాలన్నారు. రూ.11,193 కోట్ల వ్యయంతో రోడ్లు వేయబోతున్నట్లు, రూ.10,368 కోట్ల విలువైన పనులకు శంఖుస్థాపన చేస్తున్నట్లు గతంలో జగన్‌రెడ్డి బ్లూ మీడియాలో ప్రకటనలిచ్చారు. జిల్లాలో ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తున్నామని చెబితే, జగన్‌రెడ్డి ప్రజల్ని కూడా విమానాల్లో తిప్పుతారేమో అనుకున్నాం. రోడ్లు వేయడం చేతగాని సీఎం విమానాశ్రయాలు నిర్మిస్తాడా?

#### వైసీపీ ఎమ్మెల్యేలు కూడా భయపడుతున్నారు

రాష్ట్రంలోని రోడ్లపై ప్రయాణించాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు. నేడు వైసీపీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేశ్ గుంతల రోడ్డులో బైక్ కిందపడి గాయపడ్డాడు. ఆఖరికి చినజీయర్‌స్వామి కూడా ఏపీలోని రోడ్ల దుస్థితిపై వాపోయిన విషయాన్ని జగన్‌రెడ్డి గుర్తించాలి. కేంద్ర-రాష్ట్ర సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టాల్సిన అనేక ప్రాజెక్ట్‌లను అటకెక్కించారు. రాష్ట్రంలోని రోడ్లపై నాట్లు వేయడం, చేపలు పెంచడం చేస్తున్నా కూడా ముఖ్యమంత్రికి సిగ్గులేదు. రోడ్లపై నడవలేక ఎక్కడైనా ఎవరైనా సొంతంగా రోడ్లు వేసుకుందామనుకుంటే వారిని పోలీసుల సాయంతో అడ్డుకుంటున్నారు.మొసలికన్నీరు కారుస్తూ, మసిపూసి మారేడుకాయ చేస్తూ, ఎంతకాలం జగన్‌రెడ్డి ప్రజల్ని మోసగిస్తాడు? కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా వేధించినందుకే రోడ్లు, ఇతరత్రా పనులు చేయడానికి వారు ముందుకురాని దుస్థితి. జగన్‌రెడ్డి ఏలుబడిలో రాష్ట్ర పరిస్థితి పేరుగొప్ప-ఊరుదిబ్బలా తయారైందని ఆలపాటి స్పష్టం చేశారు.

# పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న జగన్ రెడ్డి

**గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తూట్లు**
**73 74వ రాజ్యాంగ సవరణ చట్టానికి తూట్లు**
**రాష్ట ఉపాధి హామీ మండలి మాజీ సభ్యుడు గురుమూర్తి**




విజయవాడ (చైతన్యరథం), అక్టోబర్ 8: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వానికి గ్రామపంచాయతీ వ్యవస్థ పట్ల నమ్మకం లేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు పంపిస్తున్న నిధులను దారి మళ్ళిస్తున్నారని రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి దుయ్యబట్టారు. శనివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా 569 కోట్లు ఒకసారి, 379 కోట్లు మరోసారి మొత్తం 948 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి 15 ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయగా, ఇందులో 379 కోట్లు గ్రామపంచాయతీల విద్యుత్ బకాయిల పేరుతో పిడి ఖాతాల్లోకి మళ్లించడం దారుణమని అన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలకు చెందిన 14 ,15 వ ఆర్థిక సంఘం నిధులు 8700 కోట్లు రాత్రికి రాత్రి రాష్ట్రప్రభుత్వం దొంగిలించారని అన్నారు. స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం పంపిన నిధులను దారి మళ్లిస్తూ, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. 73 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు నిధులు విధులు అధికారులు ఇవ్వకపోగా, ఉన్న నిధులను దారి మళ్లించడం చట్ట విరుద్ధమని అన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న పంచాయితీ సర్పంచులను రోడ్డున పడేసి, మరోపక్క వికేంద్రీకరణ పాట పాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆనాడు మహానుభావుడు నందమూరి తారక రామారావు తాలూకా వ్యవస్థను రద్దుచేసి, మండల వ్యవస్థను తీసుకొచ్చి 15 నుండి 20 గ్రామాలను కలిపి మండలంగా ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువచేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి సిఎం అయ్యాక పంచాయితీల అధికారాలను కబళిస్తూ గ్రామ సచివాలయాల్లో వైసిపి కార్యకర్తలను వాలంటీర్లుగా నియమించుకొని స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి జగన్మోహన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు వస్తున్న విశేష అదరణ చూసి, ముఖ్యమంత్రికి, వారి మంత్రులకు మతిభ్రమించి మూడు రాజధానులు పేరిట మూడు ముక్కలాట ఆడుతున్నారని వీరంకి గురుమూర్తి పేర్కొన్నారు.

# ధర్మాన, బొత్స నాలుక మడతేసే రాజకీయ వ్యభిచారులు

- అమరావతిని నిర్మించడం చేతకాని జగన్‌రెడ్డి
- కోర్టు అనుమతితో చేస్తున్న పాదయాత్ర అడ్డుకోవడానికి కుట్రలు
- పదవుల కోసం ఉత్తరాంధ్రపై మొసలి కన్నీరు
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు నక్కా ఆనంద్‌బాబు మండిపాటు



అమరావతి, అక్టోబరు 8 (చైతన్యరథం): ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానిగా అమరావతిని స్వాగతించిన జగన్‌రెడ్డి, అధికారం దక్కగానే ఎక్కడలేని అక్కసు వెళ్లగక్కుతూ, ఆ ప్రాంత రైతులపై విద్వేషంతో వ్యవహరిస్తున్నాడని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... 6 నెలల్లో రాజధాని నిర్మాణం పూర్తిచేయాలన్న హైకోర్టు ఆదేశాలను పెడచెవిన పెట్టాడు. తనకులేని అధికారం హక్కుల కోసం పాకులాడుతున్నాడు. రాజ్యాంగాన్ని, కోర్టు తీర్పులను లెక్క చేయకుండా, అమరావతిపై,ఆప్రాంత రైతులపై జగన్‌రెడ్డి విధ్వంసరచన చేస్తున్నాడు. అమరావతి రైతుల పాదయాత్రను చూసి ఓర్వలేకే జగన్‌రెడ్డి వికేంద్రీకరణ నినాదం ఆలపిస్తున్నాడు. వికేంద్రీకరణ ఊసెత్తడానికి ముఖ్యమంత్రికి మంత్రులకు సిగ్గుందా? పరిపాలనా సౌలభ్యం కోసం ఎన్టీఆర్ మండల వ్యవస్థను తెస్తే జగన్ ప్రభుత్వం దాన్ని విచ్ఛిన్నం చేసింది. అభివృద్ధికి రోల్ మోడల్‌గా నిలిచింది చంద్రబాబు అని దేశమంతా తెలుసు. రాజధాని మార్చే అధికారం తనకు లేదని జగన్‌రెడ్డికి తెలియదా? ఆ అధికారం లేదని ఒప్పుకుంటూ విజయసాయిరెడ్డి ప్రైవేట్ బిల్లు తీసుకొచ్చింది వాస్తవంకాదా? ఏపీలో రాజధానుల ఏర్పాటుపై రాష్ట్ర శాసనసభకు విస్పష్టమైన అధికారం ఉండేలా రాజ్యాంగ సవరణ చేయాలని విజయసాయిరెడ్డి పార్లమెంటులో బిల్లుపెట్టడం ముమ్మాటికీ దుర్మార్గమే. మార్చి3న హైకోర్ట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పులో రాజధాని మార్చే అధికారం శాసనసభకు లేదని చెప్పిన విషయం ముఖ్యమంత్రికి తెలియదా? మంగళ్‌సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని కూడా హైకోర్టు ప్రస్తావించింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం 6 నెలల్లో రాజధాని నిర్మాణం పూర్తిచేయడం చేతగాకనే జగన్‌రెడ్డి, అమరావతిపై సుప్రీంకోర్టుకి వెళ్లాడు. కోర్టు తీర్పులకు విరుద్ధంగా తనకులేని హక్కులు, అధికారం కోసం జగన్‌రెడ్డి ప్రాకులాడుతున్నాడు. చీటింగ్ ముఠాల సాయంతో ఓ అబద్ధాలకోరు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని ఇప్పటికే ప్రజలు వాపోతున్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రజాభిప్రాయసేకరణ జరిపితే, 52శాతం ప్రజలు అమరావతికి మద్ధతుపలికారు. ఇదే విషయాన్ని శివరామకృష్ణన్ కమిటీ తన నివేదికలో పేర్కొంది.

## కర్నూలులో జగన్‌రెడ్డి ఏం చేశాడు?

కర్నూలులో హైకోర్టు పెడతానంటున్న జగన్‌రెడ్డి ఈ మూడున్నరేళ్లలో అక్కడేంచేశాడో చెప్పగలడా? టీడీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లాలో రూ.5వేల కోట్లతో ఏర్పాటైన సోలార్ హబ్, ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్శిటీ, పాణ్యంలో రెన్యువల్ ఎనర్జీప్రాజెక్ట్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్, నందికొట్కూరులో మెగాసీడ్ పార్క్ లాంటి ఎన్నో గొప్పప్రాజెక్టుల ఏర్పాటుతో 15 వేలపై చిలుకు ఉద్యోగాలు కల్పించారు. చంద్రబాబునాయుడి ఘనతకు ప్రబల నిదర్శనంగా నిలిచిన కియా కార్ల పరిశ్రమ కళ్ల ముందు కనిపిస్తోంది. ఇలా చెప్పకోవడానికి జగన్‌రెడ్డి తన ప్రభుత్వంలో ఒక్కటైనా చేశాడా? తన సొంతజిల్లా కడపకైనా జగన్‌రెడ్డి ఏం ఒరగబెట్టిందిలేదు.

## నాలుక మడతేసే మంత్రులందరూ రాజకీయ వ్యభిచారులే

ముఖ్యమంత్రి దుర్మార్గపు ఆలోచనలను సమర్థిస్తూ కేబినెట్ మంత్రులు వ్యవహరించడం సిగ్గుచేటు. అమరావతి రైతుల్ని ఉత్తరాంధ్ర ప్రాంతంలో అడుగుపెట్టనీయమని మంత్రులు మాట్లాడటం నిజంగా క్షమించరానినేరం. ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు నరంలేని నాలుకతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఇదే ధర్మాన జగన్‌రెడ్డిని అనని మాటలులేవు. 'జగన్ పత్రికలో అన్నీ అబద్ధాలేనని, జగన్ పత్రిక ఒక కరపత్రమని, జగన్ పదవీదాహానికి అంతులేదు' అని ఇష్టమొచ్చినట్లు తిట్టాడు. అలాంటి ధర్మాన ఇప్పుడు తన నాలుక మడతేసి సిగ్గులేకుండా ఉత్తరాంధ్రను ఉద్ధరించేవాడిలా మాట్లాడుతున్నాడు. బొత్స సత్యనారాయణ అయితే ఏకంగా వైఎస్ మరణం వెనుక, జగన్ హస్తమే ఉందని గతంలో ఒక సందర్భంలో మాట్లాడాడు. జగన్ అవినీతిపై బొత్స స్పందిస్తూ, వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడున్నా దక్కాల్సింది దక్కుతుందిలే అని చెప్పలేదా? ఎవరు వడ్డించారో సీబీఐ తేలుస్తుందని అనలేదా? ఏరోటికాడ ఆపాట పాడుతూ ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారంటే నిజంగా వారంతా రాజకీయ వ్యభిచారులే.

కిరాయి మూకలతో అమరావతి రైతుల్ని అడ్డుకొని, వారినేదో చేయాలనే దుష్ట ఆలోచనలో ఈ ప్రభుత్వం, జగన్‌రెడ్డి ఉన్నారు. ప్రశాంతమైన వాతావరణాన్ని విశాఖ ప్రాంతంవారు ఇష్టపడతారు. జగన్‌రెడ్డి అంటే వారికి గిట్టదు. అందువల్లే గతంలో విజయమ్మను ఓడించారు. జగన్‌రెడ్డి కొత్తగా విశాఖను రాజధాని చేయాల్సిన పనేంలేదు. భారతదేశంలో అభివృద్ధిచెందిన నగరాల జాబితాలో విశాఖపట్నం ఎప్పుడూ ఉంటోంది. అమరావతిపై, ఆ ప్రాంత రైతులపై విషం చిమ్ముతున్నవారికి త్వరలోనే తగిన విధంగా ప్రజలు బుద్ధి చెబుతారు. జగన్‌రెడ్డి ఇప్పటికైనా తన విధ్వంస రచనకు స్వస్తి చెప్పకపోతే, ఏపీ ప్రజలు ఆయనకు సమాధికట్టడం ఖాయమని ఆనంద్‌బాబు హెచ్చరించారు.

## 13 జిల్లాల్లో అభివృద్ధికి బాటలు వేసిన చంద్రబాబు

మూడున్నరేళ్ల తన పాలనలో విశాఖపట్నంలో జగన్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం. అసలు ఉత్తరాంధ్ర ప్రాంతంలో, విశాఖలో అభివృద్ధి జరిగిందంటే అది చంద్రబాబు హాయాంలోనే. అభివృద్ధి అనే పదానికి రోల్ మోడల్ చంద్రబాబు. ఆయన పాలనను అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి. హైదరాబాద్‌లో నిర్మాణం జరిగిన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మొదలు విభజ నానంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో అభివృ ద్ధిని వేగవంతం చేసింది చంద్రబాబు. విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దడమేగాక, ఎన్నోజాతీయ, అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సంస్థలను అక్కడికి తీసుకొచ్చారు. ఐఐఎమ్, పెట్రోలియం యూనివర్శిటీ, మెడ్ టెక్ జోన్, 2 లక్షల చదరపు అడుగుల్లో మిలీనియం టవర్స్,క్లౌడ్ సిటీ ఏర్పాటుతోపాటు 3 సార్లు సీఐఐ సమ్మిట్‌ల నిర్వహించి సాగర నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుది. ఈ విధంగా చెప్పుకోవ డానికి జగన్‌రెడ్డి విశాఖలో ఏమైనా చేశాడా? తన దోపిడీకి, భూముల కబ్జాకు జగన్‌రెడ్డి విశాఖను అడ్డాగా మార్చాడు. టీడీపీ హాయాంలో ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ తోటలు సాగుచేస్తే, జగన్‌రెడ్డి వచ్చాక గంజాయి సాగుతో రాష్ట్రం పరువు తీశాడు.

## పారిశుధ్యపనులు చేయించలేని ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తుందా?

జగన్‌రెడ్డి దృష్టిలో అభివృద్ధి వికేంద్రీకరణ అంటే స్థానిక సంస్థలను నిర్వీర్యంచేసి, సర్పంచ్‌లు, మేయర్లను ఉత్సవ విగ్రహాలను చేయడమా? 14, 15 ఆర్థిక సంఘాల నుంచి పంచాయతీల అభివృద్ధి కోసం కేటాయించిన రూ.12 వేలకోట్ల సొమ్మని దిగమింగిన జగన్‌రెడ్డి, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధిచేస్తాడని ప్రజలంతా నిలదీస్తున్నారు.

గ్రామాల్లో కనీసం పారిశుధ్య పనులు కూడా చేయలేని దుస్థితిలో ఉన్న జగన్ ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ జపంచేయడం సిగ్గుచేటు. స్వలాభం దోపిడీ కోసమే జగన్‌రెడ్డి వార్డు, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చాడు.

## పరమేశ్వర్ రెడ్డి హంతకులను

# అరెస్ట్ చేయండి

### డీజీపికి చంద్రబాబునాయుడు లేఖ



అమరావతి(చైతన్యరథం), అక్టోబర్ 8: పులి వెందులలో టిడిపి కార్యకర్త పరమేశ్వర్ రెడ్డి హంతకులను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎపి డిజిపికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు డీజీపీకి ఒక లేఖ రాశారు. ఎపిలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలు లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. 2022 సెప్టెంబర్ 19వ తేదీన సింహాద్రిపురం మండలం, దిద్దె కుంట గ్రామానికి చెందిన పెద్దసోమప్పగారి పరమేశ్వరరెడ్డిని దారుణంగా హత్య చేశారు. తండ్రి హత్యపై 8మందిపై ఆయన కుమారుడు అనిక్‌కుమార్‌రెడ్డి ఫిర్యాదుచేశారు. పల్లేటి హరినాథరెడ్డి కుట్రచేసి హత్యకు పాల్పడినట్లు అదేరోజు ఫిర్యాదు చేశాడు. అయితే ఈ కేసులో ఎనిమిది మంది నిందితుల్లో ముగ్గురిని మాత్రమే పోలీసులు అరెస్టు చేశారు. హత్యలో కుట్రదారుగా ఉన్న వ్యక్తి సహా ఇతర 5గురు నిందితులు స్వేచ్ఛగా బయటతిరుగుతున్నారు. అధికారపార్టీకి చెందిన ఈ 5గురి పేర్లను ఎఫ్ఐఆర్ నుంచి తొలగించే ప్రయత్నం జరుగుతోంది.హత్యకు కారణం అయిన వారందరినీ అరెస్టు చెయ్యాల్సి ఉన్నా పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు.ఈ కేసులో ద్యర్యాప్తు ప్రక్రియను సమీక్షించి న్యాయం చెయ్యాల్సిన బాధ్యత మీపైఉందని చంద్రబాబునాయుడు రాసినలేఖలో పేర్కొన్నారు.

### శ్రీనివాసరెడ్డి హత్యకేసులో ఇసుకమాఫియా

## మూలవిరాట్టు పాత్రను వెలికి తీయండి

### పోలీసు ఉన్నతాధికారులకు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి



పామర్రు (చైతన్యరథం), అక్టోబర్ 8: తోట్లవల్లూరు మండలంలో కరుడుగట్టిన హంతకులు ముక్కునవేలేసుకునే విధంగా కొద్దిరోజుల క్రితం శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని ఇసుక మాఫియా హత్యచేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా విస్మయానికి గురిచేసిందని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శనివారం తోట్లవల్లూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సినిమా ఫక్కీలో రాజకీయ జోక్యంతో ఈ కేసును మలుపులు తిప్పుతూ మరుగునపడేలా చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కేసులో మూలవిరాట్టుగా ఉన్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పాత్రను పోలీసు యంత్రాంగం బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక డిఎస్పీ స్థాయి అధికారి శ్రీనివాసరెడ్డి హత్యపై మాట్లాడుతూ ఇసుక లావాదేవీల బేరం బెడిసికొట్టడం వల్ల హత్య జరిగిందని, కారులో గొంతునులిమి చంపారని చెప్పడం జరిగింది. మూడురోజుల క్రితం డిఎస్పీ స్థాయి అధికారి పోలీస్ స్టేషన్ కు వచ్చి కేసును సెటిల్మెంట్ చేశారు. అయితే ఈ కేసులో ఇసుక లావాదేవీలకు మించి మరో కోణం ఉంది. అసలు విషయాలు బయటకు రావాలన్నారు. శ్రీనివాస్ రెడ్డి హత్యకు స్థానిక ఇసుక మాఫియా కారణ%శీ% కాదా? ఇసుక మాఫియా నడుపుతున్నది స్థానిక ఎమ్మెల్యే కాదా? ఈ కేసులో అసలు నేరస్తులను వదిలి ఉత్సవ విగ్రహాలపై చర్యలు సరైంది కాదని వర్ల కుమార్ రాజా హితవు పలికారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

- ఈ ఎన్నికలు 2024లో టీడీపీ విజయానికి నాంది కావాలి
- ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుపై దృష్టి సారించండి
- మాజీ మంత్రి పరిటాల సునీత, బి కే పార్థసారధి పిలుపు
- ఎమ్మెల్సీ ఓటరు నమోదు పై అవగాహన



అనంతపురం (చైతన్యరథం), అక్టోబర్ 8: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని మాజీ మంత్రి పరిటాల సునీత, హిందూపురం పార్లమెంటు తెదేపా అధ్యక్షులు బి.కె పార్థసారథి పిలుపునిచ్చారు.పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటరు నమోదుపై శనివారం అనంతపురం నగరంలో పరిటాల సునీత స్వగృహంలో ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూంరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బికే పార్థసారధి, రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత, హిందూపురం పార్లమెంటు తెదేపా అధ్యక్షులు బి కే పార్థసారథి మాట్లాడుతూ డిగ్రీ చదువుకున్న వారితో ఓటరుగా నమోదు చేయించే బాధ్యత మనం తీసుకోవాలన్నారు. 2019 అక్టోబర్ 1వ తేదీ లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. 2022 అక్టోబర్ 1 నుంచి నవంబర్ 7వ తేదీ వరకు ఓటరు గా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందని.. ఫారం-18 తో పాటు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ఫోటోలు, సర్టిఫికెట్లు జత చేయాలన్నారు. వీటిని పూర్తి చేసిన ఫారాలు తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. గతంలో ఉన్న ఓటర్ లిస్టును పూర్తిగా రద్దు చేయడం జరిగిందని.. కొత్తగా ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేయించుకునేలా చొరవ తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులుగా ఉన్న వారి ఇళ్లలో డిగ్రీ చదివిన వారి చేత ఓటు హక్కు నమోదు చేయించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఓటరు నమోదే కీలకంగా ఉంటుందన్నారు. అందుకే ఇతర ప్రాంతాల్లో ఉన్న వారి చేత కూడా ఓటు హక్కు నమోదు చేయించేలా చూడాలన్నారు.

### 2024ఎన్నికల్లో విజయానికి నాంది కావాలి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు 2024లో టీడీపీ విజయానికి నాంది కావాలని పరిటాల సునీత, హిందూపురం పార్లమెంటు తెదేపా అధ్యక్షులు బి.కె పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నట్టుగానే చదువుకున్న వారు, ఉద్యోగులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారన్నారు. మరోవైపు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని.. ఇప్పటి వరకు అలాంటి ఊసే లేకుండా చేశారన్నారు. ఇలాంటి అంశాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ ఎన్నికల్లో రామ్ భూపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డి ఓటరుగా నమోదు చేసుకునే విధానం గురించి నాయకులకు అవగాహన కల్పించారు. ఈ ఎన్నికల్లో గెలిపించిన అనంతరం నిరుద్యోగులు, ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు.

# మొక్కవోని పట్టుదలతో అమరావతి రైతుల మహా పాదయాత్ర

- ఎమ్మెల్యే రామానాయుడు, యువనేత మహేష్ సంఘీభావం
- రూ.2లక్షల నగదు, 25క్వింటాళ్ల బియ్యం విరాళంగా అందజేత





పాలకొల్లు (చైతన్యరథం), అక్టోబర్ 8: అమరావతి రైతుల మహాపాదయాత్రకు పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అన్నివర్గాల ప్రజలు పాదయాత్రకు ఎదురేగి గ్రామాల్లో ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారు. శనివారం ఉదయం 8.30గంటలకు వీరవాసరం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పోలపల్లి వై.జంక్షన్ మీదుగా పాలకొల్లుకు చేరుకుంది. శనివారం నాటి పాదయాత్రకు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఘన స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. అమరావతి రైతులకు టీటీడీ మాజీ ఛైర్మన్, టీడీపీ నేత పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు పుట్టా మహేష్ సంఘీభావం ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల నగదు,, 25 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. అమరావతి పరిరక్షణ సమితి నాయకుడు తిరుపతిరావుకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా అమరావతి బహుజన జెఎసి అధ్యక్షుడు బాలకోటయ్య మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు రాజీనామాల డ్రామాలు అపాలని అన్నారు. తాటాకు చప్పుళ్లకు కుందేళ్లు బెదరవు.. పగటివేషగాళ్ల రాజీనామాల నటనకు రాజధాని ఉద్యమం ఆగదన్నారు. ధర్మశ్రీ రాజీ డ్రామాను ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మరు...దమ్ముంటే స్పీకర్ ఫార్మాట్?లో రాజీనామా ఇచ్చి ఆమోదింప చేసుకోవాలని సవాల్ విసిరారు. ఉత్తరాంధ్ర వెనుకు బాటుకు కారణం 'ఉత్తర'కుమారులా... రాజధాని రైతులా?.. చర్చకు రావాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకప్యాకేజీ,రైల్వేజోన్ తేలేక పోయినందుకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



## నేటి పాదయాత్ర వివరాలు

అమరావతి రైతుల మహా పాదయాత్ర 28వరోజైన ఆదివారం ఉదయం పాలకొల్లులో ప్రారంభమవుతుంది. ఉదయం 8:30 గంటలకు ప్రారంభమై కవిటం వరకు కొనసాగి అక్కడ భోజన విరామం తీసుకుంటారు. అనంతరం పెనుగొండవరకు 14కిలో మీటర్ల పాదయాత్ర కొనసాగుతుంది.





జాతీయం
NATIONAL NEWS

# భారత వాయుసేనకు కొత్త యూనిఫాం

## తొలిసారి ఢిల్లీ వెలుపల చండీగఢ్లో రైజింగ్ డే



చండీగఢ్: భారత వైమానిక దళానికి కొత్త యూనిఫాంను శనివారం విడుదల చేశారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎటువంటి వాతావరణం లోనైనా సైనికులు తట్టుకునే విధంగా ఈ యూనిఫాంను రూపొందించారు. ఈ యూనిఫాంను ఎయిర్‌ఫోర్స్ స్టాండింగ్ డ్రెస్ కమిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) సంయుక్తంగా తయారు చేశారు. ఈ కొత్త యూనిఫాం సైన్యం యూనిఫారాన్ని పోలి ఉంటుంది. భారత వాయుసేన 90వ వార్షికోత్సవం చండీగఢ్లో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఢిల్లీకి వెలుపల ఐఏఎఫ్ రైజింగ్ డే ఉత్సవాలు జరగడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా భారత వైమానిక దళంలో ఏడుగురు కొత్త యూనిఫాంను ధరించి పెరేడ్‌లో కనిపించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎయిర్‌చీఫ్ మార్షల్ వివేక్‌రామ్ చౌదరి హాజరయ్యారు. స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా వైమానిక దళానికి కొత్త కార్యాచరణశాఖ వెపన్ సిస్టమ్ బ్రాంచ్‌ను కూడా ఏర్పాటుచేస్తున్నట్లు ఎయిర్ చీఫ్ వీఆర్ చౌదరి తెలిపారు. దీని వల్ల ఫ్లయింగ్ శిక్షణ ఖర్చు తగ్గుతుందని, రూ.3,400 కోట్లకు పైగా ఆదా అవుతుందని చౌదరి చెప్పారు.

కొత్త యూనిఫాం ఎడారి, పర్వత భూమి, అడవి వంటి ప్రదేశాల్లో సైనికులు తమ విధులను నిర్వర్తించేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది. దీనిని తేలిక పాటి ఫాబ్రిక్ డిజైన్‌తో తయారుచేశారు. కొత్త కంబాట్ యూనిఫామ్‌లో కంబాట్ టీ-షర్ట్, ఫీల్డ్ స్కేల్ డిస్ట్రప్టివ్ టోపీ, కంబాట్ బోనీ హ్యాట్, డిస్ట్రప్టివ్ వెబ్‌బెల్ట్, యాంక్‌లెట్ కంబాట్ బూట్లు, మ్యాచింగ్ టర్బన్ ఉన్నాయి.

# 144 స్థానాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి

న్యూఢిల్లీ: 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని బీజేపీ 144 స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వాటిలో ఎక్కువగా 2019లో గెలవని స్థానాలే ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ(సోనియా గాంధీ), మైన్‌పురి (ములాయం సింగ్ యాదవ్), మహారాష్ట్రలో బారామతి (సుప్రియా సూలే), పశ్చిమ బెంగాల్‌లో జాదవ్ పూర్ (మిమి చక్రవర్తి), తెలంగాణలో మహబూబ్ నగర్ (శ్రీనివాస్‌రెడ్డి), మధ్యప్రదేశ్‌లో చింద్వారా (నకుల్‌నాథ్) మొదలైన స్థానాలు ఆ జాబితాలో ఉన్నాయి. పలువురు కేంద్ర మంత్రులు ఈ స్థానా లను సందర్శించారు.

పార్టీ కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ స్థానాల్లో పార్టీ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఆ నియోజకవర్గాల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొనే విధంగా భారీ ర్యాలీలకు ఆ పార్టీ ప్లాన్ చేస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ విషయమై ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్ర మంత్రులు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభలోని 543 స్థానాల్లో బీజేపీ 303 స్థానాలను గెలుచుకుంది.

## అరేబియా సముద్రతీరంలో రూ.360 కోట్ల విలువైన హెరాయిన్ పట్టివేత




అహ్మదాబాద్: గుజరాత్‌లోని అరేబియా సముద్ర తీర ప్రాంతంలోని తీర ప్రాంత గస్తీ దళాలు, గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ కలిసి శనివారం భారీగా హెరాయిన్‌ను పట్టుకున్నాయి. పాకిస్తాన్ నుంచి వచ్చిన బోటులో రూ. 360 కోట్ల విలువైన 50 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నాయి. బోటులో ఉన్న ఆరుగురు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు చెప్పారు. హెరాయిన్‌ను తరలించిన బోటును ఏ1 సకర్ బోటుగా గుర్తించారు. ఆ బోటును రాష్ట్రంలోని జాఖౌ నౌకాశ్రయానికి తీసుకువచ్చారు.

# శివసేన పేరు, పార్టీ గుర్తులపై నిషేధం

### ఎవరూ వాడొద్దని ఈసీ ఆదేశం

న్యూఢిల్లీ: శివసేన పార్టీతోపాటు ఆ పార్టీ ఎన్నికల గుర్తు బాణంపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) శనివారం నిషేధం విధించింది. నవంబరు 3న జరగనున్న తూర్పు అంధేరీ ఉపఎన్నికల్లో ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని తిరుగుబాటు గ్రూపు పార్టీ పేరు లేదా ఎన్నికల గుర్తును ఉపయోగించకూడదని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ ఏడాది మేలో శివసేన




ఎమ్మెల్యే రమేష్ లట్కే మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మెజార్టీ బలం తమకే ఉన్నందున పార్టీ గుర్తు తమకే కేటాయించాలని ఏక్నాథ్ షిండే వర్గం ఈసీని కోరింది. గుర్తు కోసం ఇరు వర్గాలు పోటీపడుతున్న నేపథ్యంలో పార్టీ పేరును, గుర్తును ఇరు వర్గాలు వాడవద్దని ఈసీ ఆదేశించింది. ప్రస్తుతం ఉప ఎన్నికల కోసం ఎన్నికల సంఘం నోటీపై చేసిన చిహ్నాల జాబితా నుంచి రెండు గ్రూపులకు వేర్వేరు గుర్తులు కేటాయిస్తామని ఈసీ తెలిపింది. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోపు వివరాలను అందజేయాలని ఇరు వర్గాలకు సూచించింది.






# రష్యా-క్రిమియా వంతెన పునరుద్ధరణ

మాస్కో: పేలుడు సంభవించిన కొన్ని గంటల తర్వాత రష్యా-క్రిమియాను కలిపే వంతెనను దాదాపుగా పునరుద్ధరించారు. శనివారం ఉదయం వంతెనపై ఒక ట్రక్కు పేలుడుతో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో క్రిమియాలో రష్యా యొక్క ఏకైక భూభాగంగా ఉన్న కీలకమైన కెర్చ్ వంతెన తీవ్రంగా దెబ్బతింది.

సంఘటన జరిగిన కొద్దిగంటల తర్వాత వంతెనను పునరుద్ధరించినట్లు భారత్ లోని రష్యా రాయబార కార్యాలయం తెలిపింది. రష్యన్ ఎంబసీ షేర్ చేసిన వీడియోలో కార్మికులు మరమ్మతులు చేసిన ట్రాక్‌పై రైలు నెమ్మదిగా వెళు తున్నట్లు చూపించింది. "ఉదయం సంఘటన తర్వాత క్రిమియన్ వంతెన వద్ద రాకపోకలు దాదాపు పూర్తిగా పునరుద్ధరించబడ్డాయి... మొదటి ట్రయల్ రన్ లో రైలు విజయవంతంగా రైల్వే ట్రాక్‌ను దాటింది" అని భారతదేశంలోని రష్యా రాయబార కార్యాలయం ట్వీట్ చేసింది. 2018లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా ప్రారంభించిన ఈ వంతెన ఉక్రెయిన్‌లో పోరాడుతున్న రష్యన్ సైనికులకు సైనిక సామగ్రిని తీసుకెళ్లడానికి ఒక ముఖ్యమైన రవాణా మార్గంగా ఉంది. క్రిమియా - రష్యా మధ్య సర్వీసులను నిర్వహిస్తున్న గ్రాండ్ సర్వీస్ ఎక్స్ ప్రెస్ మాస్కో సెయింట్ పీటర్స్ బర్గ్ కు సాయంత్రం రెండు రైళు ద్వీపకల్పం నుండి బయలుదేరాయని ఎఎఫ్ పి వార్తా సంస్థ తెలిపింది.

ఉక్రెయిన్ వంతెనపై చేసిన దాడిలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పేలుడు కారణంగా రైలులో రవాణా చేయబడిన ఏడు ఆయిల్ ట్యాంకర్లకు నిప్పంటింది. జెయింట్ రోడ్డులోని రెండు కార్ లేన్‌లు కూలిపోయాయని రష్యా తెలిపింది.



# హిజాబ్ వ్యతిరేక నిరసనల్లో పాల్గొన్న నా కుమార్తెను హత్యచేశారు

## నికా తల్లి నస్రీన్ ఆరోపణ

పారిస్: ఇరాన్ హిజాబ్ వ్యతిరేక నిరసనల్లో పాల్గొన్న తమ 16 ఏళ్ల కుమార్తె నికా హత్య గావించబడిందని ఆమె తల్లి నస్రిన్ షహ్కరమి ఆరోపించారు. సెప్టెంబరు 20న టెహ్రాన్‌లో హిజాబ్ వ్యతిరేక నిరసనలో పాల్గొనడానికి వెళ్లిన తర్వాత తప్పిపోయిన 16 ఏళ్ల నికా మరణంపై బలవంతంగా ఒప్పుకోమని అధికారులు తనను బెదిరించారని నస్రిన్ షాకరామి ఆరోపించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ మహిళల కోసం కఠినమైన దుస్తుల నియమావళిని ఉల్లంఘించినందుకు టెహ్రాన్‌లో పోలీసులు అమెను అరెస్టు చేసిన తర్వాత 22 ఏళ్ల కుర్ద్ అమిని మరణంపై ఇరాన్ అంతటా నిరసనలు చెలరేగాయి. మానవ హక్కుల సంఘాల ప్రకారం మహిళల నేతృత్వంలోని నిరసనలపై భద్రతా దళాల అణిచివేత డజన్ల కొద్దీ ప్రాణాలను బలిగొంది. నికా షహ్కరమి మరణం తరువాత ఆమె కుటుంబం ఆమె 17వ పుట్టినరోజున పశ్చిమ నగరమైన ఖోర్రమాబాద్‌లో ఆమెను ఖననం చేయవలసి ఉందని ఆమె అత్త అతాష్ షహ్కరమి సోషల్ మీడియాలో రాశారు. అయితే స్వగ్రామంలో ఖననం చేసేందుకు అధికారులు ఒప్పుకోలేదని తెలిపింది. నికా షహ్కరమిని బహుళ అంతస్తుల భవనం నుండి తోసివేసినట్లు ఆమె అత్త టెలివిజన్ లో తెలిపారు. అయితే ప్రేగ్‌లో ఉన్న యుఎస్ నిధులతో పనిచేసే పర్షియన్ స్టేషన్ రేడియో ఫర్దా గురువారం ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసిన వీడియోలో నికా సహజమరణం చెందినట్లు ఒప్పుకోవాలని బలవంతం చేసినట్లు నికా తల్లి పేర్కొన్నట్లు తెలిపింది. వారు అబద్ధాలు చెబుతున్నారని నిరూపించడానికి నేను చాలా ప్రయత్నించనవసరం లేదు... నా కుమార్తె అదృశ్యమైన రోజే నిరసనలలో చంపబడిందని నికా తల్లి తెలిపారు.

## ఎఫ్-35 జెట్‌లపై నిషేధం ఎత్తివేత

# తిరిగి సైన్యంలోకి తీసుకోనున్న పెంటగాన్



వాషింగ్టన్: ఎఫ్-35 యుద్ధవిమానం ఇంజి న్‌లో ఒక అయస్కాంతం చైనానుండి అనధికారిక పదార్థంతో తయారు చేయబడిందని కనుగొన్న తర్వాత ఆ విమానాలపై పెంటగాన్ విధించిన నిషేధాన్ని పెంట గాన్ ఎత్తివేసింది. జెట్‌ల డెలివరీలు తిరిగి ప్రారంభమవుతాయని పెంటగాన్ శనివారం తెలిపింది. సెప్టెంబరులో పెంటగాన్ కొత్తఎఫ్-35 జెట్‌లను స్వీకరించడం ఆపివేసింది. పెంటగాన్ ప్రధాన ఆయుధ కొనుగోలుదారు విలియం లాప్లాంటే అక్టోబర్ 8న ఎఫ్-35 విమానాలపై నిషేధాన్ని సడలిస్తూ యుఎస్ మిలటరీ సంతకం చేసిన విషయాన్ని తెలియజేశారు.

జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా విమానాన్ని ఆమోదించడం చాలా అవసరమని లాప్లాంటే ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 2023 నాటికి అంచనా వేయబడిన ఒప్పందం ప్రకారం చివరి విమానాన్ని ఆమోదించే వరకు తాజానిర్ణయం వర్తిస్తుందని పేర్కొంది. పంప్ సరఫరాదారు, హనీవెల్ ఇంటర్నేషనల్ ఇంక్ మెటల్ కోసం ప్రత్యామ్నాయ మూలాన్ని కనుగొనడానికి ప్రత్యేక లూబ్రికెంట్ వినియోగించనున్నారు. దీనివల్ల అయస్కాంతం సమాచారాన్ని ప్రసారం చేయదు, విమానాలకు హాని కలిగించదు. భద్రతాపర మైన ప్రమాదాలు ఏమీ ఉండవని తెలిపారు. ఎఫ్-35 జెట్ లో ఇతర చైనీస్-మూలం అయస్కాంతాలు ఉన్నాయి. అవి గతంలో పెంటగాన్ అధికారుల నుండి మినహాయింపులను పొందాయి.

# సర్పంచ్‌లను అరెస్టు చేయడం దారుణం: వైవీబీ

● రూ.8,700 కోట్ల నిధులు పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలి



అమరావతి (చైతన్యరథం) అక్టోబర్ 8 : గ్రామీణ ప్రజల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి బలంగా తెలిపిన సర్పంచ్‌లను అరెస్టు చేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో ఉన్న12,918 మంది సర్పంచ్‌లు నిధులు, విధులు, హక్కులు, అధికారాల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆర్థిక సంఘం నిధులు రూ.8,700 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీల ఖాతాల్లో జమ చేయటంతో పాటు గ్రామ సర్పంచ్‌ల గౌరవ వేతనాలను రూ.15000కు పెంచాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను మా గ్రామ పంచాయతీల, సర్పంచుల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అధికారాలను గతంలో మాదిరిగానే పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను గ్రామ పంచాయతీల పరిధిలోనికి తీసుకువచ్చి మరియు సర్పంచుల ఆధీనంలోనే వారితో పని చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇలా మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘాలు చేస్తున్న 12 డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాజకీయాల కతీతంగా సర్పంచులు అందరం ఐక్యమై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైవీబీ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కి మెమోరాండం ఇవ్వడానికి వెళ్ళిన సర్పంచులను అరెస్టు చేయడం దారుణమని, దీనిని మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గం



మచిలీపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 8: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును తొలగించడం దుర్మార్గమని, ఆ జీవోను వైసీపీ వెంటనే రద్దు చేయాలని మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు డిమాండ్ చేశారు. గుడ్లవల్లేరు గ్రామంలోని టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. విజయవాడకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టి ఎన్టీఆర్‌పై గౌరవం ఉన్నట్లు నటించిన జగన్‌రెడ్డి వర్సిటీకి ఆయన పేరును తొలగించి కపట బుద్ధిని బయటపెట్టుకున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అరాచకాలు, దాడులు, విధ్వంసాల పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. నీచ రాజకీయాలు చేస్తున్న పాలకులకు ప్రజలు బుద్ధి చెప్తారని కొనకళ్ల నారాయణరావు హెచ్చరించారు. ఎన్టీఆర్ పేరు వర్సిటీకి కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని కొనకళ్ల నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొచ్చేలా ప్రతిఒక్కరూ పనిచేయాలి

● శ్రేణులకు దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపు



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 8 : వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొచ్చేలా ప్రతిఒక్కరూ పనిచేయాలని మాజీ మంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు శ్రేణులకు సూచించారు. శనివారం మైలవరం పట్టణంలోని 93వ పోలింగ్ బూత్ పరిధిలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యకర్తలు, శ్రేణులతో సమావేశమైన ఆయన నియోజకవర్గానికి పూర్వవైభవం తీసుకొద్దామని వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసర ధరలు పెరిగిపోయాయన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో రౌడీ రాజకీయం నడుస్తున్నదని, దానికి చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఏపీ సీఎంగా చంద్రబాబును గద్దెనెక్కించాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని చెప్పారు. అందుకనుగుణంగా తాను శక్తివంచన లేకుండా పనిచేస్తానని, క్యాడర్ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు దారుణం

● గూడూరులో పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



గూడూరు (చైతన్యరథం) అక్టోబర్ 8: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ గూడూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాశిం సునీల్ కుమార్ హాజరైయ్యారు. దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం తెలిపి అనంతరం దీక్షలో కూర్చున్నారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతగాక జగన్‌రెడ్డి ప్రాంతాలు, వ్యక్తుల మధ్య గొడవలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగించే స్థాయి వైసీపీ ప్రభుత్వానికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల హాస్పిటల్‌ని పూర్తి చేయాలని ధర్నా

చింతలపూడి: నియోజకవర్గ పరిధిలోని చింతలపూడి లో 100 పడకల హాస్పిటల్‌ని పూర్తి చేయాలని ధర్నా నిర్వహించారు. ముందుగా పాత బస్టాండ్ లో ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రభుత్వ హాస్పిటల్ సూపరెండెంట్ డా.రసూల్ కి మెమోరాండం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం మాట్లాడుతూ కమ్యూనిటీ ఏరియా ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలు గానీ పరికరాలు గానీ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే 100 పడకల హాస్పిటల్ ని పూర్తి చేయాలని,అలాగే ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ప్రసూతి వైద్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా రైతు కార్యదర్శి కొత్తపూడి శేషగిరిరావు,ఎంపీటీసీ తుల్లిమిల్లి విజయ భాస్కర్,రాష్ట్ర మహిళా అంగన్వాడీ కార్యదర్శి ముళ్ళగిరి సుందరమ్మ, నాయకులు పాదిలి రాయప్ప, నియోజకవర్గ నాయకులు పల్లి శ్రీను,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నందిపాము నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బాబు,ఉపాధ్యక్షులు ఎర్రమాల సత్యనారాయణ, నాయకులు నలమాటి రామకృష్ణ, రావెళ్ల హనుమంతరావు,టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షులు కర్లపూడి రాజరత్నం, ఉపాధ్యక్షుడు కంభం రమేష్,దొడ్డిగర్ల ప్రభాకర్, itdp మండల అధ్యక్షుడు బాణావతు శంకర్,tnsf మండల ప్రధాన కార్యదర్శి గద్దే శివ కోటేశ్వరరావు,వెంకి,తోకూరి ఏబు,గద్దే వెంకట్, సయ్యద్ మెహబూబ్,రేచర్ల గ్రామ అధ్యక్షుడు పూసునూరి సుబ్బారావు,మానేపల్లి రాజారావు,కంచర్ల నాగేశ్వరరావు, మారుమూడి థామస్ తదితరులు పాల్గొన్నారు

# రాయదుర్గం సోలారు పార్కు మరో లేపాక్షి హబ్ కాకూడదు



- రాయదుర్గంలో సోలార్ పార్క్ ఏర్పాటు వెనుక అనేక అనుమానాలున్నాయి
- సోలార్ పార్క్ కోసం 15 వేల ఎకరాల్లో లీజు ప్రాతిపదికన భూములు తీసుకుంటోంది
- సోలార్ పార్క్ కోసం ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడా లీజు ప్రాతిపదికన భూములు తీసుకోలేదు
- లీజు అగ్రిమెంట్ చేసుకున్న వెంటనే రైతులకు రావాల్సిన రాయితీలు అందవు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం(చైతన్యరథం) అక్టోబర్ 8:** సోలార్ పార్కు ఏర్పాటు ప్రతిపాదన తీరు అనేక అనుమానాలను రేకెత్తిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొందరు అధికారపార్టీ నాయకుల స్వార్థానికో ప్రయివేటు సంస్థల స్వీయ ప్రయోజనాలకో వేలాది ఎకరాల రైతుల భూములు బలి కాకూడదన్నారు. ఇది ఇంకో లేపాక్షి నాలెడ్జి హబ్ కుంభకోణంగా మారిపోకూడదన్నారు. రాష్ట్రంలోనే తొలిసారి రైతుల భూములు కొనుగోలు చేయకుండా కేవలం లీజు ఒప్పందాలతో సుమారు 15 వేల ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించడం, నోడల్ ఏజెన్సీగా సోలార్ పార్కుల ఏర్పాటులో ఎంతమాత్రం అనుభవం లేని నెడ్‌క్యాప్ సంస్థను నియమించడం అనుమానాలను బలపరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సోలారు పార్కుల ఏర్పాట్లను అంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ చూడాల్సి ఉందన్నారు. ఈ సంస్థ 2015 నుంచి ఇప్పటిదాకా రాష్ట్రంలోని అనంతపురము, కర్నూలు, కడప, కృష్ణా జిల్లాల్లో సుమారు నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ పార్కులను అభివృద్ధి చేసిందన్నారు. ప్రస్తుతం ఆయా పార్కుల్లో పలు ప్రైవేటు సంస్థల అధీనంలో విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. సోలారు పవర్ కార్పొరేషన్ రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి, మౌళిక వసతులను కల్పించి, ఆసక్తి కల్గిన ప్రైవేటు సంస్థలకు వాటిని అప్పజెప్పడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే రాయదుర్గం ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకుంటున్న సోలారు పార్కునకు నోడల్ ఏజెన్సీగా సోలారు పవర్ కార్పొరేషన్‌ను ఎందుకు నియమించలేదో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వరంగ సంస్థల్ని కాదని, నెడ్‌క్యాప్‌కు బాధ్యతలు ఎందుకు ఇచ్చారు?

రాష్ట్రంలో పారిశ్రామిక వాడల అభివృద్ధిలో విశేష అనుభవమున్న ఏ.పి.ఐ.ఐ.సి. సంస్థ ద్వారా అయినా భూసేకరణ జరిపితే కొంత గ్యారంటీ ఉంటుందన్నారు. సదరు సంస్థ ద్వారా ఎందుకు భూసేకరణ చేయడం లేదో ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. అటు పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థగానీ, ఇటు సోలారు పవరు కార్పొరేషన్ ప్రమేయంకానీ లేకుండా రాయదుర్గంలో సోలారు పార్కును ఎలా అభివృద్ధి చేస్తారని కాలవ నిలదీశారు. పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకే నెలకొల్పిన ప్రముఖ ప్రభుత్వరంగ సంస్థలను పక్కన పెట్టి, ఏమాత్రం అనుభవం లేని నెడ్‌క్యాప్‌ను రంగంలో దించడంలోనే ఏదో మతలబు ఉందని ఆయన సందేహం వ్యక్తపరిచారు. అంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు సోలారు పార్కులకు రైతుల భూములను లీజుకు తీసుకోలేదన్నారు. రాయదుర్గం ప్రాంతంలో సొలారు పార్కు ఏర్పాటును తాము స్వాగతిస్తున్నామని, దీని కోసం భూములు విక్రయించడానికి చాలామంది రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇటీవల డి.హీరేహాల్ మండలం మురడిలో అధికారులు నిర్వహించిన సమావేశంలో కూడా తమ భూములను కొనుగోలు చేసి, వాటిని స్వాధీన పరుచుకోవాలని పలువురు రైతులు కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందువల్ల మార్కెట్ రేటు చెల్లించి రైతుల భూములను నిరభ్యంతరంగా స్వాదీనపరుచుకోవచ్చని సూచించారు.

### నాలెడ్జ్ హబ్‌కు 8800 ఎకరాల భూములిచ్చిన రైతులు ఏళ్ళ తరబడి విలపిస్తున్నారు

కర్నాటక రాష్ట్రంలో పావగడ పరిసరాల్లో లీజు ప్రాతిపదికన సోలారు పార్కును గతంలో ఏర్పాటు చేశారన్నారు. అయితే అక్కడ పండ్ల మొక్కలు, ఇతర చెట్లకు, బోరు బావులకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చారన్నారు. ఇక్కడ మాత్రం అన్ని రకాల భూములకు ఒకే లీజు రేటు నిర్ణయించడం సహేతుకం కాదన్నారు. సోలారు పార్కుకు రైతులు భూములివ్వడం వల్ల ప్రతి ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే రైతు భరోసా సాయాన్ని కోల్పోవాల్సి ఉంటుందన్నారు. ఇన్-పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం లాంటి సహాయాలను సైతం పోగొట్టుకుంటారన్నారు. అలాగే బ్యాంకుల నుంచి పంట రుణాలను కొత్తగా పొందేందుకు అవకాశం లేకపోగా పాత అప్పులను కూడా చెల్లించాలన్న ఒత్తిడిని రైతులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇన్ని త్యాగాలు చేసి రైతులు నెడ్‌క్యాప్ సంస్థకు భూములప్పజెబితే దానికి సొంతంగా లీజు మొత్తాలు చెల్లించే ఆర్థిక స్తోమత ప్రశ్నార్థకమన్నారు. నెడ్-క్యాప్ వంటి చిన్న సంస్థకు సొంతంగా ఇంత పెద్ద ప్రాజెక్టును చేపట్టే సామర్థ్యం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నట్లు అదానీ సంస్థ కోసమే ఈ తతంగమంతా జరుగుతున్నా, వారు సోలారు పార్కు ఏర్పాటు చేయడానికి ఎన్నేళ్ళు పడుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి అన్నారు. ఎందుకంటే సుమారు 4670మెగావాట్ల సామర్థ్యంతో సోలారు పార్కులను ఏర్పాటు చేస్తామని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి)తో అదానీ సంస్థ 2020లోనే ఒప్పందం చేసుకున్నా, ఈనాటికీ ఒక్క మెగావాట్ కూడా నెలకొల్ప లేదన్నారు. ఏడాది కిందట రాజస్థాన్‌లో సోలారు విద్యుదుత్పత్తి చేసి అంధ్రప్రదేశ్‌కు సరఫరా చేయాలన్న అదానీ సంస్థ ప్రయత్నాలకు న్యాయపరమైన చిక్కులు ఎదురై అది కాగితాలకే పరిమితమైందన్నారు. ఇలా.. అలూ చూలూ లేకపోయినా అదానీ సంస్థ పేరును ప్రచారంలో పెట్టి రాయదుర్గం ప్రాంతంలో వేలాది ఎకరాల రైతుల భూములను స్వాధీనం చేసుకోవాలనుకోవడం కుట్రపూరితమే అవుతుందన్నారు. ఇప్పటికే పరిశ్రమలు వస్తాయన్న భావనతో, వాటిలో తమ పిల్లలకు ఉద్యోగావకాశాలుంటాయన్న ఆశతో కొడికొండ పరిసరాల్లో లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు 8800 ఎకరాల విలువైన భూములిచ్చిన రైతులు ఏళ్ళ తరబడి ఎలా విలపిస్తున్నారో కళ్ళారా చూస్తున్నామన్నారు. రాయదుర్గం సోలార్ పార్కు ముసుగులో సేకరించే 15వేల ఎకరాల భూముల రైతులకు అలాంటి చేదు అనుభవం రాకుండా ఉండాలంటే పారదర్శకంగా వ్యవహారాలు నడపాలని కాలవ సూచించారు. రైతుల నుంచి భూములను కొనుగోలు చేయాలని, లేని పక్షంలో సొలారు పవర్ కార్పొరేషన్ లేదా ఏ.పి.ఐ.ఐ.సి. సంస్థలతో ఒప్పందాలుండేలా చూడాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## అభివృద్ధి చేతగాక పేర్లు మార్చుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు

- పతివాడ నారాయణస్వామి ఆగ్రహం



**నెల్లిమర్ల (చైతన్యరథం) అక్టోబర్ 8:** విజయనగరం హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మహారాజ ప్రభుత్వాసుపత్రి పేరును ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మర్చడాన్ని నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పతివాడ నారాయణస్వామి ఖండించారు. వైసీపీ ప్రభుత్వానికి అభివృద్ధి చేయడం చేతగాక యూనివర్సిటీల పేర్లు, ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థల పేర్లను తొలగిస్తూ పైసాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, పార్లమెంట్ పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, డెంకడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మాజీ సీఎచ్‌సీ చైర్మన్ పతివాడ తమ్మినాయుడు, పార్లమెంట్ టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు పతివాడ తారక రామనాయుడు, పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకిరీ ప్రసాద్, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, బీసీసెల్ కార్యదర్శి దాంగ బులోకం, ఎస్సీసెల్ కార్యదర్శి రజప్పన్న, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు, నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు పిన్నింటి కిషోర్, తెలుగుయువత పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు, నెల్లిమర్ల మండల తెలుగుయువత అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన

● ప్రొద్దుటూరులో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పర్యటన



ప్రొద్దుటూరు (చైతన్యరథం) అక్టోబర్ 8: ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గంలోని మూలవారిపల్లె గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యావసరాల పెరుగుదలతో పాటు, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు భారీగా పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలన పోవాలంటే తిరిగి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు తెలుగుదేశం తెలుగుయువత అధ్యక్షుడు టీ.భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలి

● పార్టీ శ్రేణులకు ఆర్.జితేంద్రగౌడ్ పిలుపు



గుంతకల్లు (చైతన్యరథం) అక్టోబర్ 8: రాబోయే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం గుంతకల్లు పట్టణంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని కచ్చితంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, అందుకోసం ప్రతి పల్లె మరియు పట్టణంలో ఉన్న పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ విజయానికి ప్రతికార్యకర్త కష్టపడి పనిచేయాలి

● ఆత్మీయ సమావేశంలో టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



కిర్లంపూడి (చైతన్యరథం) అక్టోబర్ 7: కిర్లంపూడి మండలం తామరాడ రామచంద్రపురం శృంగారాయునిపాలెం, ఎన్ తిమ్మాపురం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 2024లో రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలు ప్రజలకు వివరించాలని తెలియజేశారు. సభ్యత్వ నమోదు పూర్తిచేయాలని ఓటుతో ఆధార్ లింకు చేసుకుని కొత్త ఓట్లు జాయిన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, కిర్లంపూడి మండల ప్రధాన కార్యదర్శి గోడెబాల, పంచాది నానాజీ, గంధం సిద్దేశ్వరరావు, ధోని దొరబాబు, మంచి కంటి శ్రీను, కానూరికానులు, సోమునారాయణరావు, అల్లుమల్ల బాబి, కాసా సంతోష్ బొజ్జపు నాగేశ్వరరావు, అల్లుమల్ల పెద్ద వెంకన్న, కరణంబురయ్య, పప్పల బాబులు తామరాడ రామచంద్రపురం శృంగారాయునిపాలెం, ఎస్.తిమ్మాపురం గ్రామల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతటా టిడిపి జెండా రెపరెపలాడించాలి

● శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు



నందిగామ (చైతన్యరథం) అక్టోబర్ 8: రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ జెండాను రాష్ట్రమంతటా రెపరెపలాడించాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శ్రేణులకు సూచించారు. శనివారం నందిగామ పట్టణంలో నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో రాక్షస పాలన చూస్తూనే ఉన్నామని, ఏం కొనేటట్లు లేదు, ఏం తినేటట్లు లేదని, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి గద్దెనెక్కిన నాటి నుంచి రాష్ట్ర ప్రజానికాన్ని టాక్స్‌ల రూపంలో ఉక్కుపాదంతో తొక్కుతూనే ఉన్నాడని అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి రక్షణ లేకుండా పోయిందని, దీనిపై ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజలలోకి విస్తృతంగా విషయాలను తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్క నాయకుడిపై ఉందన్నారు. బాదుడే..బాదుడే కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకోని వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న పన్నుల భారాన్ని ప్రతి ఒక్క ఓటరుకు తెలియజేయాలన్నారు. పార్టీ సభ్యత నమోదు కార్యక్రమముపై ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేసి నమోదు కార్యక్రమమును విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ నేతలు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, యూనిట్ ఇన్‌ఛార్జీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడును విజయవంతం చేయండి

● శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపు



గురజాల (చైతన్యరథం) అక్టోబర్ 8: ఈ నెల 19వ తేదిన నరసరావుపేటలో నిర్వహించే మినీ మహానాడుకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు శ్రేణులకు సూచించారు. శనివారం గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం మరియు దాచేపల్లి టౌన్‌లో నిర్వహించిన టీడీపీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి మండలం మరియు దాచేపల్లి టౌన్‌లోని అన్ని గ్రామాల, అన్ని వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది. అనంతరం దాచేపల్లి మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి చెందిన, దాచేపల్లి టౌన్‌లోని ప్రతి ఒక్క వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎలాంటి కృషి చెయ్యాలి, రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి ఏవిధంగా పనిచేయాలో ప్రణాళిక రూపొందించారు. పార్టీ సభ్యత్వాలతో పాటు ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియన వేగవంతం చేయాలన్నారు.

# రాజధానిగా అమరావతి కొనసాగడం ఖాయం

● బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు (చైతన్యరథం) అక్టోబర్ 8: ఎవరెన్ని చెప్పినా రాష్ట్రానికి రాజధానిగా అమరావతి కొనసాగడం ఖాయమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు వ్యాఖ్యానించారు. శనివారం వేలివెన్ను గ్రామంలోని రైతు సంఘ భవనం నందు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మన నియోజకవర్గంలో జరగబోయే అమరావతి - అరసవల్లి రైతుల మహాపాదయాత్ర ఏర్పాట్లు గురించి చర్చించారు. అమరావతి రైతులకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని, యాత్ర చేపడుతున్న రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, నిడదవోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన సూర్యారావు, ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొతికాల రామకృష్ణమ్మ, నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జన నీరాజనాలతో ముందుకు సాగుతున్న జ్యోతుల నవీన్ పాదయాత్ర



● భూపాలపట్నం, గెద్దనాపల్లి, వేలంక వరకు సాగిన నాలుగవ రోజు పాదయాత్ర

కాకినాడ (చైతన్యరథం) అక్టోబర్ 8: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు టీడీపీ యువనేత జ్యోతుల నవీన్ చేపట్టిన పాదయాత్ర నాలుగవ రోజకు చేరింది. శనివారం కిర్లంపూడి మండలం భూపాలపట్నం, గెద్దనాపల్లి, వేలంక వరకు సాగిన పాదయాత్రకు పలువురు టీడీపీ నేతలు సంఘీభావం తెలిపారు. లోక్‌సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ బాలయోగి, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు భూపాలపట్నం సర్పంచ్ వీరం రెడ్డి కాశిబాబులు యాత్రలో పాల్గొని నవీన్‌తో కలిసి నడిచారు. ఈ యాత్రకు నియోజకవర్గ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా జననీరాజనాలతో మహిళల మంగళహారతులతో ముందుకు సాగింది. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... వైసీపీ పాలనలో ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ఇసుక, మట్టి, భూ కబ్జాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి దళితులను మోసం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. డ్రిప్ప సబ్సిడీ ఎత్తివేసి రైతులను మోసం చేసి పేద వారు కోలుకోలేని విధంగా నిత్యావసర వస్తువులు గ్యాస్, పెట్రోల్, డీజిల్, సిమెంట్, కరెంట్ చార్జీలు పెంచి సామాన్యులపై పెను భారం మోపారని అన్నారు. రాష్ట్రం అవినీతి కుపంగా మారిందని, పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు రద్దు చేయడంతో పాటు చంద్రన్న భీమా వంటి పథకాలు రద్దు చేసి పేదవాడి జీవితాన్ని మరింత దుర్భరం చేశారని నవీన్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొని పాదయాత్ర విజయవంతం చేశారు.

## కుట్రలో భాగంగానే ఎన్టీఆర్ పేరు తొలగింపు: ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి (చైతన్యరథం) అక్టోబర్ 8: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కనిగిరిలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరును వైసీపీ కుట్రపూరితంగా తొలగించారని మండిపడ్డారు. అభివృద్ధి చేయడం చేతగాక ఉన్న సంస్థల పేర్లు మార్చుతూ జగన్‌రెడ్డి పైశాచిక



ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెజవాడను మురికివాడగా మార్చిన వైకాపా

● ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 8: విజయవాడ నగరంలో ఏ మూలకు వెళ్ళినా డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయని, వైసిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఎక్కడా కూడా డ్రైనేజీ పనులు చేయకుండా విజయవాడ నగరాన్ని మురికి కూపంలా తయారు చేశారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం సున్నపుబట్టీల సెంటర్ వద్ద ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గద్దె రామమోహన్ సొంత నిధులతో కొనుగోలు చేసిన రూ.45 వేలు విలువ చేసే మూడు తోపుడు బళ్ళను వి. రాకేష్, ఈ.నూకమ్మ, జి.రమణలకు ఉచితంగా అందజేశారు. అనంతరం మొబైల్ అన్నక్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి కోగంటి వెంకట రిహాన్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కార్పొరేషన్లో అధికారంలోకి వచ్చాక చెత్తపన్ను వసూలు చేయడంలో పెట్టిన శ్రద్ధ చెత్తను క్లీన్ చేయడంలో చూపడం లేదన్నారు. ఎక్కడా కూడా సైడ్ డ్రైన్స్ క్లీన్ చేయడం గానీ, అండర్ గ్రౌండ్ డ్రైన్స్ పొంగితే వాటిని



సరిచేయడం గానీ మున్సిపల్ కార్పొరేషన్ పాలకులు, అధికారులు మరిచిపోయారన్నారు. వర్షపు నీరు, డ్రైనేజీ నీరు, చెత్తా చెదారాలతో వెలువడుతున్న దుర్గంధంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరుమాత్రం కార్పొరేషన్ డ్రైనేజీల క్లీనింగ్, పారిశుధ్య పనులపై ఒక అధికారిని, క్రింద స్థాయిలో పారిశుధ్య పనులు చేసే కార్మికులను మాత్రం పెట్టలేకపోయారన్నారు. వైకాపా నాయకులు గంజాయి విక్రయాలపై పెట్టిన దాంట్లో కొంతమేరైన ప్రజల సంక్షేమంపై పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. నగరంలో గంజాయి నియంత్రించడంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని, ఎవరిపిల్లలను వారే కనిపెట్టుకుని వారి జీవితాలు గంజాయికి బలికాకుండా తల్లిదండ్రులే కాపాడుకోవాలని గద్దె రామమోహన్ కోరారు.

## కరణం ధర్మశ్రీ రాజీనామా అంతా డ్రామా

● మండిపడ్డ పల్లా శ్రీనివాసరావు




విశాఖ (చైతన్యరథం) అక్టోబర్ 8: కరణం ధర్మశ్రీ రాజీనామా అంతా డ్రామా అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఇది వైసీపీ నాయకులు డ్రామా ఆడుతున్నారని, అందుకే హై కోర్ట్ నుంచి మూడు రాజధానులు బిల్లు వెనక్కి తీసుకున్నారని అన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తానని చెప్పిన జగన్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు ఏర్పాటు చేయలేదో చెప్పాలన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని కళ్ళబొల్లి మాటలు చెప్పి ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మడం లేదని, ప్రజల్ని రెచ్చగొట్టడం సరికాదన్నారు.

### టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు

జే.ఎ.సీ మీటింగ్ అంతా బూటకమని, ఈ మూడేళ్ళలో వైసీపీ ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మూడు రాజాధానులు కోసం రాజీనామా చేస్తానని అంటున్న.. వైసీపీ నాయకులు మంత్రులు.. స్టీల్ ప్లాంట్ కోసం ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. అమరావతి రైతులకు సంఘీభావం తెలిపితే తప్పేంటని నిలదీశారు. విశాఖలో భూములు ఒక వైపు తాకట్టు పెడుతూ.. మరో మూడు రాజధానులు డ్రామా ఆడుతున్నారని, ఈ విషయాన్ని విశాఖ ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, ఎం.కె జోగి నాయుడు, కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి, మొల్లి పెంటిరాజు, రత్నకాంత్, లంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహారాజ ప్రభుత్వాసుపత్రి పేరు మార్పు దారుణం



విజయనగరం (చైతన్యరథం) అక్టోబర్8: విజయనగరంలో ఉన్న మహారాజ ప్రభుత్వాసుపత్రి పేరును ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మాజి కేంద్ర మంత్రి వర్యులు పుసపాటి అశోక్ గజపతిరాజుని నెల్లిమర్ల టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, డెంకడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, పార్లమెంట్ పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకిరీ ప్రసాద్, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైల పల్లి సింహాచలం, ఎస్సీసెల్ కార్యదర్శి దాంగ బులోకం తదితరులు పాల్గొన్నారు.

## రాక్షసుడిగా మారిన జగన్‌రెడ్డి

● పల్లె రఘునాథ్‌రెడ్డి మండిపాటు



సత్యసాయి జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 8: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పును నిరసిస్తూ శనివారం నల్లమాడ మండలం కేంద్రంలో టీడీపీ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఏపీ సీఎం రావణుడిలాంటి రాక్షసుడు జగన్ రెడ్డి అని, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి వైస్ జగన్ దుష్ట పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఇంట్లో పుట్టిన ప్రతి పిల్లవాడికి జగన్ పేరు పెట్టాలని వైసీపీ ప్రభుత్వం ప్రత్యేక జీవో తెస్తుందేమోననే భయంగా ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనంతా ధ్వంసం.. విధ్వంసంతో సాగిందని, జగన్ అసమర్థ పాలనతో అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఏపీ ప్రజలకు జగన్ శనీలా దాపురించాడని, ఏపీకి ప్రధాన జీవనాడైనా పోలవరాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. అమరావతి రాజధాని రైతులు చేస్తున్న యాత్రే వైసీపీకి అంతిమయాత్రగా నిలుస్తుందన్న ఆయన... తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని బినామీ పేర్లతో లేపాక్షి, వాన్‌పిక్ సెజ్‌ల ద్వారా లక్షల ఎకరాల భూమి కారు చౌకగా రైతుల నుంచి కొట్టేసి లక్షల కోట్లు సొంత ఖాతాలకు మళ్లించారని అన్నారు. సీఎం పదవిని అడ్డం పెట్టుకొని జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచేశాడని, ఇసుక, మద్యం, సిమెంట్, స్టీలు ధరలు పెంచి జగన్ లక్షల కోట్లు కాజేస్తున్నాడని అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి రాజకీయ అవగాహన లేదని, అమరావతి రాజధాని అటవీ ప్రాంతంలో ఉందని పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడడం రాజకీయ అవగాహనరాహిత్యమన్నారు. కొందరు కులం పేరుతో రాజకీయ అజ్ఞానంతో అమరావతి రాజధానిని అడ్డుకుంటున్నారే తప్ప మరొకటి లేదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు నీళ్లు ఇస్తామని ప్రతిపక్షంలో ప్రగల్బలాలు పలికిన శ్రీధర్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దాన్ని గాలికి వదిలేశాడు. 195 చెరువులకు నీళ్లు నింపే వరకు టిడిపి పోరాటం చేస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనంపై మోగుతున్న ధరల బాదుడు

● చింతమనేని ఆధ్వర్యంలో బాదుడే బాదుడు నిరసన కార్యక్రమం



దెందులూరు (చైతన్యరథం) అక్టోబర్ 8: వైసీపీ పాలనలో జనంపై ధరల బాదుడు మోగుతోందని టీడీపీ మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గంలోని పెదవేగి మండలం గార్లమండుగు పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. నిత్యావసర ధరల నుంచి పెట్రోలు, గ్యాస్, డీజిల్, సిమెంట్, ఇసుక, కూరగాయల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల మోతతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది యువత ఉపాధి అవకాశాల కోసం ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రగతి సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన వంతెన పనులు వెంటనే చేపట్టాలి

● అధికారులకు జయమంగళ వెంకటరమణ వినతి



కైకలూరు (చైతన్యరథం) అక్టోబర్ 8: ప్రమాదకరంగా మారిన వంతెన పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ వినతిపత్రం అందజేశారు. కైకలూరు నుంచి కలిదిండి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో పులవ కాలువ పైన ఉన్న వంతెన వరదల కారణంగా మునిగి ప్రమాధకరంగా మారిందన్నారు. యుద్ధప్రాతిపధికిన బేయిలింగ్ వంతెన నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెన్మెత్స త్రినాధరాజు, రాష్ట్ర తెలుగురైతు అధికారప్రతినిధి సయ్యపురాజు గుర్రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పోలవరపు లక్ష్మీరాణి, మండలపార్టీ ప్రధానకార్యదర్శి పి.రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ, నియోజకవర్గ మహిళ అధ్యక్షులు తెంటు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ మండల మహిళ అధ్యక్షులు గంగుల శ్రీదేవి, కైకలూరు పంచాయితీ వార్డు సభ్యులు మంచికంటి శ్రీనివాసు, మేడూరి నాంచారయ్య, మండల తెలుగుయువత అధ్యక్షులు అసాని ఖాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిపల్లి సతీష్ ఖన్నా, పళ్లెం తాతారావు, పడమట వాసు, శీలం కృష్ణవేణి, గంగుల ఏసురాజు, కంచర్ల రామకృష్ణ, కర్రీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చోని చేతిలో రాష్ట్రం : తిక్కారెడ్డి

● మంత్రాలయంలో సమీక్షా సమావేశం




మంత్రాలయం (చైతన్యరథం) అక్టోబర్ 8: రాష్ట్ర పరిపాలన ఒక పిచ్చోని చేతిలో ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రం పిచ్చోని చేతులో ఉందని, ఎప్పుడూ ఏం చేస్తాడో తెలియదని, జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా అమరావతిని బ్రహ్మాండమైన రాజధానిని నిర్మిస్తామని చెప్పడం జరిగిందని, కానీ నేడు మాట తప్పి, మడమ తిప్పిన జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమై ఏం చేయాలో తెలియక రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు పరిస్థితి గుంతలు గుంతలుగా ఉన్నాయని, వర్షాలు ఎక్కువ పడి చాలా వరకు పంటలు దెబ్బతిన్నాయన్నారు. అధికార పార్టీ నేతలు మాత్రం కర్ణాటక మద్యం, ఇసుక అమ్మకాలు తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం : మాలేపాటి సుబ్బానాయుడు

● కావలిలో శ్రేణుల ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



కావలి (చైతన్యరథం) అక్టోబర్ 8: అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వ్యాఖ్యానించారు. కావలి రూరల్ మండలం, చెన్నయపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగన్‌రెడ్డి చేపడుతున్న అరాచక పాలనపై ప్రజలు తెలియజేసేలా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ... వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఈ మూడున్నర సంవత్సరకాలంలో నిర్మాణాలను కూలుస్తూ... చేతగాని ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలన్న చంద్రబాబు నాయుడుకు ఎవరు సాటిరారని, ప్రజలు బాగుపడాలంటే వారికి సంక్షేమాలు అందాలంటే రాబోవు ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యవసర వస్తువులు ఏ విధంగా ఉన్నాయో మరి ఈరోజు ఏ విధంగా పెరిగాయో ప్రజలు ఆలోచించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.


రుషికొండ మొత్తం
జగన్ రెడ్డి ఆధీనంలోకి..
ప్రైవేటు చేతికి
రుషికొండ బీచ్
నిర్వహణ పేరుతో అప్పగింతకు యత్నాలు
ఇకపై బీచ్‌లో అడుగుపెట్టాలంటే... ప్రవేశ రుసుము చెల్లించాల్సిందే
టెండర్లు పిలిచిన
రుషికొండపై నిర్మిస్తున్నది
రుషి కొండకు గుండు కొట్టించేది
జగన్ రెడ్డి ప్యాలస్ కట్టుకోడానికి
బీచ్‌ను ప్రైవేటుకిచ్చేది ఏరియా
మొత్తం తన గుప్పిట ఉండటానికి